Regd No. N 45 / M 3813

102857

ఒక అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥మార్గశిర బ॥౨ (౧౬-౧-౧౯౪౧ ఫ.) సోమవారము సంచిక ౬౨

బల్గేరియాకు రష్యా హెచ్చరిక

బ్రిటిషుసేనలు సిద్దీబారానిని పట్టుకొనుట

దక్షిణ ఆఫ్రికాలో బ్రిటిషు విజయము

సిదీబరానిఆక్రమణము

౨౦౦౦ ఇటాలీయ ఖైదీలు అపారయుద్ధసామగ్రి చిక్కుట.

దక్షిణఆఫ్రికాలోయుద్ధమునుగూర్చి డిసంబరు౧౦వతేదీనుండి ౧౨వ తేదీవరకు వచ్చినవార్తల లోకథ అద్దముతిరిగినది. డిసంబరు ౭వతేదీనాడు రాత్రియప్పుడుఎడారిలో బ్రిటిషుసేనలు రహస్యముగా బయలుదేరి ౧౦వ తేదీయంతయు వేచియుండి ఈరాత్రిలో ఇటాలీయసేనలపై దెబ్బతీయుటకైనంత దూరమునకుచేరుకొని, ౯వతేదీ ఉదయము దెబ్బతీయుటకేతిసినవి బ్రిటిషుసేనలకుతోడుగా బ్రిటిషు విమానములును, బ్రిటిషునౌకలునుకూడశత్రుసేనల కట్టుబాటునువిచ్ఛిన్నముచేయుచుండెను. ఈసారి బ్రిటిషువిమానములు శత్రుసేనలకును, శత్రుసైనిక సామగ్రికి కలిగించినవష్టము అపారమైనది. ౧౧వతేదినాటికి సిద్దిబార్రాని బ్రిటిషు సేనలచే పట్టుకొనబడెను. అనేకులు ఇటాలీయ సైనికాధికారులును, ౨౦౦౦ మంది ఇటాలీయ సైనికులును పట్టుబడిరి. ఇంకను బ్రిటిషుసేనలు ముందుకు నడచుచు పోరాడుచుండ ఇటాలీయ సేనలు వెనుకకు పారిపోవుచున్నవి. బ్రిటిషువిమానములు ఇటాలీయా విమానాశ్రయములపైకి పోయి క్రిందనుండిన అనేకములైన ఇటాలీయ విమానములపై బాంబులువేసి ధ్వంసము చేసినవి. అదిస్ అబాబానుండి జిబూటీకి పోవు రైలుబాటకూడ బ్రిటిషువిమానములచే ధ్వంసము చేయబడినది ఇటాలీయుల యుద్ధ సామగ్రి అధికముగా బ్రిటిషుసేనలకు చిక్కినది.

అమెరికా ఉక్కు-ఎగుమతుల తగ్గింపు

అమెరికాఅధ్యక్షుడగు రూజ్వెల్టుగారు డిసంబరు ౧౦వతేదీన గావించిన ఒకఆజ్ఞలో ... [illegible]

టాంజియరులో స్పెయిను ఉద్ధృతము

టాంజియరులో స్పెయినుదళంకు ... [illegible]

జర్మను నౌకలనష్టాలు

డిసంబరు ౧౦ వతేదినాటివార్తయొకటి "దయిమోడ్" అనుబ్రిటిషుక్రూయిజరునౌక ఒకజర్మను వర్తకనౌకనుపట్టుకొనబోగా ... [illegible]

బల్గేరియాకు రష్యా హెచ్చరింపు

బల్గేరియాగుండా జర్మనుసేనలు గ్రీసుమీదికిపో నిచ్చినట్లయితే బల్గేరియాకుచేదుఫలితములగునని ... ఆనేరప్యావారు ఓవరేవుల నాక్రమించగలరని రష్యావిదేశాంగశాఖ ప్రధానకార్యదర్శి బల్గేరియారాయబారిగారితో ఇటీవల సోఫియాలో ... డినపుడు తెలిపినాడు

తాయిలాండు ఇండోచైనా పోరాటము

ఇండోచైనాకు ప్రాటెక్టరేటులో ప్రధానపట్టణమగు వియంటియాన్ పై తాయిలాండువారి విమానాలు డిసంబరు ... [illegible]

... చాలవంతెనలురస్తాలు ధ్వంసముచేయబడెను ఉభయపక్షములవారును గాయపడిరి ఈవిద్రోహుల నిరుగుబాట్లను ప్రభుత్వమువారు అణచివేసిరి

గాంధీమహాత్ముడు

(రెండుభాగములు)

రాజకీయముగను, సాంఘికముగను, ఆర్థికముగను అధోగతిపాలై బానిసలుగ జీవించుచు, అధర్మములపాలై, ఆత్మగౌరవమును గోల్పోయి, స్వయం శక్తి విడనాడి అనాథలైన భారతీయుల నుద్ధరించుటకై,

"ఎప్పుడెప్పుడధర్మము వృద్ధిజెందునో దానిని బోకార్చుటకై జన్మించుదు"నని శ్రీకృష్ణుడు వక్కాణించినటుల

మహాత్మా గాంధీ అవతరించెనని ... [illegible] యబడిన అద్వితీయమైన గ్రంథము.

శ్రీ డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి ... "... లుకు" గలదు ... [illegible]

దేశోద్ధారక గ్రంథమాల. ... [illegible]

ప్రకటన

... [illegible] హర్షత్ ... [illegible]

గ్రీకుల విజయాలు

ఇటలీయుల పరాజయ కారణాలు

ఈదినవరకు ... గ్రీసు, ... [illegible]

ఇటాలీయుల అపజయ కారణాలు ... [illegible]

యుగోస్లేవియా-హంగరీల మైత్రి

... [illegible]

గోండులు, వారిఆచారాలు

భయంకరంఅడవులు, వినోదకరదృశ్యములు

(ఏ. యస్. గుప్తగారు)

గోండులగ్రామాలు బహుచిన్నవి అప్పుడప్పుడు వీరలుకొన్ని కారణాంతరముల వల్ల గ్రామము మునుపటి యితరగ్రామములకు వెళ్ళి స్థిరనివాసము గావించుకొనుటయు యేదో నొక చెట్టుపేర పైనను మొగిపేర్లైనను ఒకపల్లెను యేర్పాటు చేసికొనుచుండుటయు కలదు ఉదాహరణముకు దాగూడెము అనగా వెలగి చెట్టుపేర ఆగ్రామము స్థాపింపబడినది ప్రతిసంవత్సరము ఊరికట్టు టయు కోళ్లను మున్నగువాటిని బయటవేలాడగట్టుటయుగలదు ఇందువలన జబ్బులురాదని విశ్వాసము చచ్చినవారికొరకు జ్ఞాపకార్థమై [illegible] (యెరనిరంగు) గల పతాకమునుంచుటయు స్మశానవాటికలో జరుగుచుండును

మానవత్వము

వీరు పనిదొంగలు కొందరు అయినప్పటికిని బాలుర కూడా యేదోనొకపనిలో నున్నట్లు చూచుచుందుము వీరు గొప్పకార్యదీక్షాపరులై నను వీరిలో విద్యాగంధము లేకుండుటచే ఎలుకలవలె జీవనములగడుపుచు బహు అమాయకత్వము [illegible] మునిగియున్నారు ఇతరులను మోసగించకుండుటయును నష్టముగలిగింపజేయు కాంక్ష లేకుండుటయును వీరిలోగల మానవత్వమే కొరకు మనకు తప్పక సర్కారుఉద్యోగిగాని సాహుకారు గాని ఎవరు వచ్చిననూ వీరి బాగి ముమున్నంత వరకు సత్కరించుచుండుటయు తగు తాముఆకలిగొనుచున్నను ఆహారము లోనుంచుకొనుటయు అతిథులకు సమర్పించుచు చిప్పవా, బియ్యము మున్నగుసీధాలతో సగుటయు వీరిఆచారములోగలదు అతిథులకు భోజనమును వ్యవస్థచేయుటకు సౌకర్యార్థమై హవాల్దార్ అనబడువాడుండును యీహవాల్దారుకు ఆయా గ్రామాలగోండులే వేతనముల నిచ్చుచుందురు

హవాల్దారులు విశేషముగా పట్వారీ మున్నగు రెండువర్గములకు చెందినవారైయుందురు ఈ హవాల్దారులు గొండు తెనుగు ఉర్దూమున్నగు భాషలలో మాటాడుశక్తియుండినగాని ఆ పదవినిప్రాప్తించరు గ్రామాదులను మహారాజ పట్టడించియుండుటచే ఆటవుకొట్లో అట్టుండేటి భయంకరముగా నుండుటవలన అతిథులను ఆ గ్రామమునుంచి పోదలచినగ్రామమువరకు యీ హవాల్దారులుచేర్చి వెళ్ళిపోదురు

మనోజ్ఞదృశ్యాలు

అడవులందు సూర్యకిరణములు ప్రవేశించకుండుటచే సాయంత్రమునూర్యాస్తమయసందర్భమున నెట్లుండునో అట్లుండును కొన్నివృక్షములు నగరం దెందవందలఅడుగులయెత్తుగానూడాగలవు దట్టమైనఅడవులగునక వివిధమృగజాలము గర్జించుచుండును పులులగర్జనము పక్షులగానము వృక్షములఅల్లాటము నదులవినోదకర స్వరము లు వంపులుత్రిప్పులు రంగురంగులవృక్షములు ను పర్వతములును హృదయాకర్షకదృశ్యములు నై బహురమణీయముగనుండును

ఈ అరణ్యములందు త్రికాలములందుసూడా యేవైనా పండ్లుఫలములుండుటగలదు పూర్వము యీఅడవులు ఋషుల నివాసములందు పాలపండ్లు చిటకాలు [illegible] ఉల్లెతపలుగలు జివులీకపండ్లు మున్నగు వి జిల్లా ఆసిఫాబాదలోతప్ప [illegible] భాగ్యనగము మున్నగుప్రాంతములందు లేకను లెలుచుమున్నది

బాటలు

బాటలన్నియు కొద్దివెడల్పుగలిగియును అచటచట రెండుదిక్కుల గొప్పగొప్పగుంతలుండునవియు అనుటవలన యేకొద్దిపారపాటైనను బండితోసహా చెల్లాచెదరగుఅగును బాటలలో రాళ్ళరప్పలు ఒడ్డువంతలుండుటవలన భర్తృఒంట్లోగా కనపడునుకూడా పరిగాపోజాలవు కొట్టుపైబటూడా [illegible] గ్రామాలు అవి

ఆచారాలు

యెక్కువేవిచెప్పినను నాయకపెత విరికివర్షము మెండు పంటఅసంగ్రహముగ రాత్రిం పగళ్ళు చేతులలోనే కాలముగడుపుచుందురు [illegible] మరియు మొవాడము అనురెండుగ్రామాలు కలవు

నదులు

ఈ గ్రామాలనుంచి రెండువేర్వేరునదులు ప్రవహించుచుండుటగలవు ఆసిఫాబాదుకు పడమర దక్షిణమునగల [illegible]గూడెం మరియు తుంపెల్లి అనుగ్రామాలకు ఈరెండునదుల సంగమము గలదు అప్పుడు ప్రిమోక్ అనుపేరుతో ఆసిఫాబాదు మరియు యితరగ్రామాల పైన్ జేయుచు [illegible] గాల పడును ఈనదులు పుట్టు స్థలము నుంచి ఆసిఫాబాదకు చేరువరకును [illegible] కోసుల లోగా [illegible] గొప్పగొప్పగుంపులుగ తిరిగివచ్చును గిస్నె ధరికి వెళ్ళునప్పుడు [illegible] కోసులలో యీ ఒకేన [illegible] గలిసినది ఈనదులకు రెండుతీరములందు ఉల్లిపూల చెట్లున్నవి వ టిపరిమళము గులాబీవలె కమ్మనివాసనగలదైయుండును

భూములు

ఇచటిభూములు సతెమర్త్యముగా చేరియున్నందువలన తగులాభములు బహుయజాలకున్నను అవివిమృగములు చేలను చెరచకుండుటకై ఒకకొయ్యకు అడ్డము చిన్నబద్ద చేతులవలె కట్టి దానికి గొంగడిచింపు తగిలించి కొయ్యకొన్న చిగురిగి నున్నముతో పూయబడి రెండుకన్నులవలె రంధ్రములుగలది తగిలించుటవలన మృగములు మాచి వెరచి తిరిగిపోవుటకలదు గొడ్డులకైతే రగులుచున్న కొరవి కనిపిస్తే నేచాలు తక్షణమే పారిపోవుటకలవు రాత్రిసమయములందవేటకి వెళ్ళినను వీరు అగ్నికొత్తాయిలేకుండా వెళ్ళరు వీరిని దోచుకొని తినువారిక మాచి మంచిభవనములందు నివసించుటకును ఇంద్రభోగముల పొందుటకును వీలగుచున్నది కాని పాపము వీరిఅదృష్టమేమిటోగాని తినుటకాహారము కట్టుటకు వస్త్రము నివసించుటకు తగు చోటులేక తహతహలాడుచుండుట చూడనివిషయములుకావు వర్షములుకురియక పైరులునశించుసంధర్భమున ఒకరొకరలకి కప్పుకట్టి కప్పగల్లిని దానిపేర ఉపవాసముగ గావించుచు వర్షము కురియవంతనే చందాలుప్రోగుచేసి అందరుఏకత్రులై అరణ్యములందు వంటలువండుకొని భోజనములు గావించుకొనుచుండుటగలదు వీరు మోటార్ విమానము పొగబండి ఫోనుగ్రాఫు రేడియో సైకిల్, మున్నగువాటిని చూచి బహుఆనందింతురు మరియు వీరిపిల్లలను మోటారులో యెక్కింతుమని ఎజ్జగించినంతనే వారుఊరెక్కుటయు జరుగుచుండును పైవటలో చెప్పుడేదికొనవచ్చినను గుంపులుగుంపులు గాగుమిగూడి అలకించుచునిలుచుందురు వీరు యీర్ష్యారహితులేగాక కలహములను దగ్గరికిరానీయకుందురు యేకార్యమునందైనను పట్టుదలగలిగినవారు వీరిలోగలప్రభుభక్తి చూడండి మొన్న జరిగినపట్టాభిషేకసందర్భమునసర్కారీఉద్యోగులను గాయపరపకుండినట్లు ప్రభుత్వప్రకటనచే దర్శనము

ఆటపాటలు

విద్యాగంధమెరుగని గోండులుకూడా కొన్ని కోలాటములకు సంబంధించినపాటలు గొండములో పాడుచుంటుండుట పేర్కొనదగినవిషయము పైన పేర్కొనబడిన అడవులందు కొండచిలువల సంచారముఅధికము కొన్నిసందర్భములందీపాములు వారిని లవరకోకవోట మొక్కువతిపడి చెదలుపట్టినవిగా నుండుటచే మొద్దయుండవచ్చునని కొందరుభ్రాంతిపడుదురు దగ్గరకు వచ్చినంతనే అమాంతముగా మనుష్యులనేగాక మేకలను దూడలను కోడెలేగలను అనాయాసముగా దిగమింగి తక్షణమేయేవోకొక చెట్టునకుపడిపెట్టినంతనే చిదచిదలై జీర్ణమైపోవును

నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ

కార్యకారిణీ సభ సమావేశము

నిన్న నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ స్థాయిసంఘ సమావేశము జరిగినది శ్రీయుత మందుముల రామచంద్రరావుగారు అధ్యక్షత వహించిరి యం వేంకటనారాయణరెడ్డిగారు (ఉపాధ్యక్షులు) చిక్కడపల్లి రామచంద్రరావుగారు (కార్యదర్శి) వెల్దుర్తి మాణిక్యరావుగారు [సంయుక్త కార్యదర్శి] ఎ శ్రీనివాసరెడ్డిగారు (కోశాధ్యక్షులు) ఇతర సభ్యులగు మిస్టర్ లక్ష్మీనరస్యయ్యగారు రావి నారాయణరెడ్డిగారు పట్టకోట ఆళ్వారుస్వామిగారును సభకువచ్చియుండిరి

కార్యక్రమము

గత సభాకార్యము (౨౩-౧-౧౯౪౦ ఫ ౫-౨-౧౯౪౦ ఫ ౧౧-౨-౧౯౪౦ ఫ ౨౦-౨-౧౯౪౦ఫ) చదివి వినిపించబడెను

స్థాయిసంఘసభ్యులలో ఖాళీఅయిన సభ్యులకు మహబూబునగరం జిల్లాతరపున శ్రీ వెంకటరెడ్డిగారిని హైద్రాబాదుతరపున తేలుకుంట వెంకటేశ్వరరావుగుప్తగారిని ఎన్నికొనడమైనది బాబఝురీగోండుల కొల్పుఅవిషయమున విచారణసలుపుటకు చేసిన కార్యకారిణీసభా తీర్మానమును కొలయాపన దైనందున సభవారు ఉపసంహరించుకొనిరి.

౧౯౪౦ మార్చి ౧౯౪౦ఫ తేదిన జరిగే స్థాయిసంఘసమావేశములో ప్రవేశపెట్టబడు తీర్మానములు ఆలోచింపబడి [illegible] తీర్మానములు ప్రవేశపెట్టుటకు కార్యదర్శిగారిని కోరనైనది

హనుమకొండ కాకతీయ ఆంధ్రయువజనసంఘమువారు పంపినలేఖపై ఈకార్యకారిణీసభవారు ఆలోచించినారు వరంగలులో సమావేశము చేయు విద్యామహాసభలో ఆంధ్రమహాసభా కార్యకర్తలుచేరుట సమంజసమా కాదాయని ఆలోచించబడెను- అది విద్యామహాసభఅయినందున కార్యకర్తలుచేరకూడదని అంతేంచుట అసమంజసమని తలచుచు అందు చేరుట చేరకపోవుట వారిస్వేచ్ఛపైన ఆధారపడియున్నదనియు కాని విద్యావిషయములలో ఆంధ్రమహాసభలలో ఇంతవరకుచేయబడిన తీర్మానములతత్వమునకు వ్యతిరేకమైన తీర్మానములు ఈవిద్యామహాసభలోవచ్చినచో ఆంధ్రమహాసభా తీర్మానముల తత్వమునే వాదించవలెనని సభవారుఅభిప్రాయపడిరి అక్టోబరు [illegible] కార్తీకమాసాంతమువరకు లెక్కలు చదివి అంగీకరించబడెను

బస్సులో ఇబ్బందులు

సూర్యాపేట ౯-౧౨-౫౦

నిన్న ౭-౧౨-౫౦ సాయంకాలము ౬ ౫౦ టలకు శ్రీరాధకిషన్‌రావుగారు బస్సు ఇన్స్పెక్టరు చందుపట్లఅను గ్రామములో (ఖమ్మంరోడుపై) ఖమ్మంనుండివచ్చు బస్సుఇన్‌స్పెక్షన్ చేయుటకై వేచియుండెను. బస్సుకుముందర జోసఫ్ గారను క్రైస్తవసోదరుడు టూరింగు కారుతో ప్రయాణీకులతో వచ్చుటచూచి టూరింగు వారిని ఆపుచేయుచుండిరి. డ్రైవరుగారు దీనిపై దుర్భాషలాడి సామాన్య ప్రజలముందర అగౌరవపరచినందున ఇన్స్పెక్టరుగారు తగు చర్యతీసుకొనగనని అనగ మిక్కిలి క్రోధముతో సూర్యాపేటలో ప్రయాణీకులతో తిరిగి ఆపుకు కుమ్మరైను. ఇంతలో ఇన్స్పెక్టరుగారు తనకారు చేసి బస్సుపోయినతర్వాత సూర్యాపేటకు బయలుదేరి మధ్యలో వీరును డ్రైవరు కలుసుకొనిరి. డ్రైవరును చూడగనే భీతిచే మోటరుసైకిల్ను ఒక ప్రక్కనుండి నడిపించుచుండగ టూరింగును మిగులసమీపమునకు తెచ్చి ఆపెను. అట్లు యిద్దరు మోటర్లనాపిరి. డ్రైవరుగారు తమ హ్యాండిల్‌తో వారితలపై పెద్దగాయముపడునట్లుకొట్టగా రక్త ప్రవాహముచేత రిమోటరు మరియు డ్రెస్సు తడిసి పోయినట్లు గాక నిండెను. వారి వెంబడనున్న ఒక ఎల్లవాడు అమీనుగారికి కాపు నిడెను. గాయపడ్డవారిని కొందరు క్రైస్తవసోదరులు హాస్పిటాలుకు కొనిపోయి పట్టీలు కట్టి తర్వాత పోలీసు ఇన్‌స్పెక్టరుగారు వచ్చిరి.

పోలీసుజవానులు లారీ టూరింగుకార్లు ప్రభుత్వాజ్ఞలకు విరుద్ధముగా ప్రయాణీకుల కూర్చుండబెట్టినప్పటికి పూరుకుండుచున్నారు.

ఇందువలన ప్రభుత్వమువారిచే నియమింపబడిన ఆజ్ఞలతో ప్రయాణీకులకు ఏమాత్రము మేలు కలుగకున్నది. గాన పోలీసునాయకులు దీనిపై శ్రద్ధవహించి ప్రజల మేలుకోరి మరియు ప్రభుత్వాజ్ఞలకు బద్ధులుగానుండగలరు.

కృతజ్ఞతలు

రాయరావుపేట ౬-౩-౫౦

నేను మరియు నామిత్రులగు కొమ్మిడి వాసుదేవారెడ్డిగారు యిద్దరముకలిసి ఎంధువర్గదర్శనార్థము కార్తీక బ ౧౦ ల రోజున బయలుదేరి రామచంద్ర కేశిరెడ్డిపల్లె అంకుశాపురము యర్రండ తోటపల్లి పోతవరము హుసునాబాద్ రాయిపల్లు మున్నగు గ్రామములలో సుమారు ౧౫ రోజులు యాత్రచేసివచ్చితిమి. మేము ఎక్కడికేగినను మాముఖ్యోద్దేశము ఆంధ్రోద్యమ ప్రచారమే. కావున యీపర్యాయము మాయాత్రలో మేము చాలవరకు సఫలురమయితిమి.

మేము బయలుదేరినపుడు శ్రీప్రతాపరెడ్డిగారిచే రచింపబడిన హిందువులపండుగలు నిజాం రాష్ట్రపరిపాలన హైందవధర్మవీరులు ప్రౌఢమహత్వములు మున్నగు గ్రంథములు కొన్ని ప్రతులు మాతోకూడ గొనిపోయితిమి. అట్టివిపడనం యందు ఆంధ్రులకు నూతనోత్సాహము కలిగించెను. మీరు వ్రాసిన గ్రంథములన్ని ముఖ్యముగా పల్లెలలోయుండువారికెంతో ఉపయోగమైన ఇంకా వలయువారు గోలకొండకార్యాలయమునుంచి తెప్పించుకొనవచ్చును. ప్రతి ఆంధ్రుడు తప్పక యీగ్రంథములు చదివితీరవలసినదే. వెల కూడ అతిస్వల్పమే.

ఉదారస్వభావులు మరియు ప్రజాసేవలాషులగు శ్రీకొమ్మిడి నరసింహారెడ్డి కొండాపురము గారు మా యీడీడపల్లెలగు రాయరావుపేట జమీలపేటలలో స్థాపింపబడిన మద్యపాననిరోధకసంఘమునకై కేంద్రసంఘము హైద్రాబాదునుంచి వెలువడుచున్న మద్యపాననిరోధకసచిత్రమాసపత్రికను ౨ సంవత్సరములకుగాను చందా చెల్లించి ఉచితముగా ఇయచేయుచున్నారు. కావున మేము రెండుగ్రామాల పౌరులతరఫున శ్రీవారికెంతయో కృతజ్ఞులము.

ఇట్లు

వి. యన్. దీనబంధు,

మ. ని. సంఘము రాయరావుపేట

తా॥ మెదిచల్ జి. ఆత్రాఫ్ బల్దా

(మరిమాత్రము ...... తెలుగు ...... కోరకు ...... దీనబంధుగారు ...... మాయందు ...... కొందరి ప్రజాసేవ ...... కాలమునంతయు వినియోగించుచున్నారు ...... చునములకు ...... హితంగా ...... ప్రజలకు ఉపకారులని యెరుగ ...... ఇట్టివారు రాష్ట్రీయులు ...... సం)

నర్సంపేట

శిఖోన ఆంధ్రగ్రంథాలయము

పాకాల తాలూకాలోని నర్సంపేట పోతనాంధ్రగ్రంథాలయమునకు సరియైనట్టి యమునేకముష్య పత్రికలు తెప్పించుట జరుగలేదు. అందుకుగాను కొందరి ప్రముఖుల దాన్యపూర్వకముగ పత్రికలు తెప్పించవలెనని గ్రంథాలయమువారు వేడినందున ఈరోజు గ్రంథాలయములో సమావేశమయి పత్రికలు దానపూర్వకముగా దయచేసినారు. ఇదిచాల ప్రశంసనీయము. కావున ప్రతిశాపసమునకు తాపత్రయపడుచున్న ఆంధ్రసోదరులకు నిరుత్సాహము కలుగకుండునట్లు తోడ్పడవలెనని యార్థించుచున్నాము. గ్రంథాలయములో నాలుగు ...... ఆంధ్రాభ్యుదయమునకై తోడ్పడి చందాదారులను చేర్చి సకాలములో చందాలు చెల్లించి మా కృషికి తోడ్పడి శీఘ్రదశతో నేతుంచుటకు కారణభూతులగుదురని కోరుచున్నాము. కావున యిది చాల విచారకరమైన అంశము.

ఇట్లు

ఎ. వి. పురుషోత్తంరావు, అధ్యక్షుడు

౫-౩-౧౩౫౦ఫ | వుట్యాల

జోగిపేట

పద్మశాలి యువజనసంఘము

(ఒకవిలేఖరి)

ఈసంఘము స్థాపించి నాలుగుమాసములు గడచినది కాని కొన్ని నాళ్ళనుండి కులపెద్దల కటిలత్వముచే సంఘము పలుయిడుములు ఎదుర్కొనవలసివచ్చినను యువకులు లెక్కచేయక క్రమముగా డపసాగిరి కార్యదర్శిగారి గృహములో ౧౧దకు మూడుపార్టీలవారొకచో గుమిగూడి గ్రామమందలి కులజులనెల్లరాపించి ౧౦ దులో పాల్గొనవలెనని చెప్పినారు. సంఘ యువకులు గృహస్థులు పెత్తనములు లెక్కచేయక విందులో పాల్గొనినారు.

ఇపుడు ఇల్లిల్లుసమూర ధనయనుమిపచే ఆహాల్ చేసినడబ్బుతో విద్యాభివృద్ధికి కారణమగు ఈ ౧౦సోమవారం పద్మశాలిగ్రంథాలయము స్థాపించినారు. సంతోషము కానిదీనికార్యకర్తలు పెద్దలెల్లెయగుటచే సంతోషకరముగా నడుపగలరా? యనుశంక గలుగుచున్నది.

బండకొత్తపల్లి

శారదానికేతన గ్రంథాలయ స్థాపన

(ఒ ౨) - ౧౩౫౦ఫ

ఆంధ్రజనసంఘపట్టీ తాటిపాముల తా॥ సూర్యాపేటలోచేరిన మా గ్రామమునకు శ్రీయుత ఎందాలరామకవి అగ్రాసనాధిపతిగారు వచ్చిరి. ఆంధ్రమహాసభ ఉద్దేశములను తెల్పుచు ముఖ్యతమమగు విద్యనుగూర్చి నేడు మా గ్రామ ఖాన్గీబడియందు పురజనులను లక్ష్మారెడ్డిగారి అధిపత్యమున సమావేశపరచిరి.

తర్వాత గ్రంథాలయము స్థాపించిరి. అన్నగులు కర్షకులను రాత్రి పాఠశాలయందు విద్య నేర్చుకొనుటకై యొప్పించిరి. కావున గ్రంథాలయముతోబాటు రాత్రి పాఠశాలయు స్థాపింపబడెను.

కీ॥ శే॥ కొల్హాపూరు రాజాగారు

హైదరాబాదు (దక్కను) బహిమన్ ౮ బొంబాయి రాజధానిలోని కొల్హాపూరు సంస్థానం మహారాజాగారు ఇటీవల చిన్నవయస్సునందే ఆకస్మికంగా మరణించినందులకు హైదరాబాదునగరంలోని ౯౨ హిందూ సంస్థల సభ జరిగెను. అధ్యక్షులుగా నియమింపబడిన రా॥ బ॥ విశ్వేశ్వరనాథరావు రాజాబహదూర్ అంబాదాసు గారు అధ్యక్షత వహించిరి. పండిత వినాయకరావుగారున్నూ శివకుమారుమిశ్ర వారును శ్రీరామ నన్నూభాయిగారున్నూ నరేంద్రప్రసాదు ఉగ్రసాగర్ విశ్వనాథరావుమున్నగువారలున్నూ మాట్లాడిరి. తర్వాత సభవారు తమ విషాదమును వ్యసనమును ప్రకటించుచు శోకశీర్మానమును గావించిరి.

విషాదము

ఇటీవల హైదరాబాదు వంస్థాన కాంగ్రెసు పక్షమున గాంధీమహాత్ముని చే అనుమతులై సత్యాగ్రహము చేసి జెయిలుకు వెళ్ళినవారలలో నొకరగు ప్రాణేశాచారిగారి సతి వాగం రోజుల క్రితం కీర్తిశేషురాలైనది.

గోలకొండపత్రిక

విక్రమనామసం॥రమార్గశిర బ॥ ౨
సోమవారము

" నా హిందూస్థానము "

శ్రీ అమెరీగారు ముద్దు ముద్దుగా మాట్లాడినామనుకొంటారు. గొప్ప రాజనీతిని ప్రకటించినా మనుకొంటారు. కాని ఇప్పుడింగ్లండులోని రాజకీయనాయకులు వారి మాటలను పాటించుటలేదు. ఆనుచ్చట లేమికాని గత గురువారమునాడు అమెరీగారు మరల లండనులో ఏదో ఒక "జల్సా"లో ఒక చిన్న ఉపన్యాసం కావించినారు. అందువారుకొత్తగా చెప్పింది ఏమిన్నీలేదు. ప్రసాదించింది అంతకూలేదు. సమాధానము కుదిరించే జాడయే లేదు అయినా మనకు బుద్ధివచ్చే ఒక మాట చెప్పినారు. వారు ఆమాటను లీలగా చెప్పినారో ఎట్లు చెప్పినారో కాని మనం మాత్రం దానిని పరమార్థంగా తీసుకోవలసినదే.

వారుచెప్పిన హితబోధయేమనగా:—భారతదేశంలోని ప్రతిపౌరుడును "ఇది నా దేశము,—హిందూస్థానము నాకు ముఖ్యమైనట్టిది" అను భావనకలవాడుగా నుండవలెను. అని తెలిపినారు. ఇదిచాలాబాగాఉంది. అయితేదీనికిముందుగా వారొక చారిత్రికవిషయం చెప్పినారు. అదేమంటే భారతదేశానికి "రాజ్యాంగైక్యత" (Political unity) ఇంగ్లీషువారి పరిపాలనలోనే కలిగినట్టు అనాదినుండి యెన్నడున్నూ కలుగలేదు అని సెలవిచ్చినారు. ఇది తప్పు. అమెరీగారు పొరపాటుపడినారు. భారతదేశానికి ఎన్నియోమారులు రాజ్యాంగైక్యత కలిగియుండెను. చంద్రగుప్తునికాలము లో కలిగెను. అశోకునికాలంలో కావేరి మొదలుకొని హిమాలయాం వరకును పశ్చిమమున ఆఫ్గనిస్థానమును కలుపుకొని దానికన్నను పశ్చిమంలోనుండు దేశాన్ని ఆక్రమించుకొని తూర్పున బర్మా వరకును హిందూసామ్రాజ్యం వ్యాపించుకొనిపోయెను. మొగల్ చక్రవర్తులకాలములోను కృష్ణకు దక్షిణభాగం వదలితే తక్కిన హిందూస్థానమంతయునుఏకచ్ఛత్రాధిపత్యంగా వర్తించినది. రాజ్యాంగైక్యతకు ఆకాలంలో రాజులు చక్రవర్తులు ప్రధానం కాదు. ప్రధానమైనసూత్రము "గ్రామపరిపాలనా సూత్రం". గ్రామసంఘాలు (Village communities) అఖిలభారతంలో వ్యాపించిన్యాయవిచారణచేసెను. తీర్పులుచెప్పెను శిక్షలువేసెను. రాజులకు అందు జోక్యంలేకుండెను. ఇంగ్లీషువారు వచ్చినతర్వాత వీటిని ధ్వంసముచేసి రాజ్యాంగైక్యతను నాశనముచేసిరి. ఆకాలములో రాజులు సైన్యాలు యుద్ధముచేయుచుండగా వారి వెనుకభాగమందే గ్రామాలలోని సేద్యగాండ్లు ఆయుద్ధాలనుకూడ సరిగా చూడకుండా తమ సేద్యాలు చేసుకొంటూ ఉండినారు. ఈ విషయం ప్రపంచంలో ఏమూలనోనైనా ఎన్నడైనా ఉండినదా ఈనాటి యుద్ధధర్మమెట్లుందో అమెరీగారికిప్పుడు బాగా అనుభవంలోనే ఉన్నదికదా?

అమెరీగారుచెప్పిన రెండవ ఉపదేశం అనగా "భారతదేశం నాది అనే భావన భారతీయులకు గాఢంగా కలుగవలెను" అనుదాన్ని మేముశిరసావహించుచున్నాము. దేశభక్తిని మనం నేర్చుకొంటే ఇంగ్లీషువారివద్దనే నేర్చుకొనవలెను. వారికుండు దేశభక్తిలో సహస్రాంశముకూడా మనకు లేదని సిగ్గుతో చెప్పవలసివచ్చినది. మన భారతీయులకు ఈ తెలివియుండిన ఈ నాడు "పాకిస్తాన్" పొటమరించియుండదు. మనభారతీయులకు చీనాజనులకును, జపానుజనులకు గల దేశభక్తిలో శతాంశముకూడా లేదు. చీనా జపానులలోని ఒక విచిత్రాచారమును మన ఎనులు బి గాంగున్నారుగవలెను. ఇటీవల చీనాలో ఎవ్వరో ముసల్మానులను "ముస్లింజాతి" (muslim race) అని వర్ణించినారట. అందుపై ఆ ముసల్మానులకు కోపం వచ్చింది. "మాది ఒకే, చైనాజాతి. మతభేదాలు ఉండవచ్చును. కాని దేశాన్ని బట్టి మాలో భేదంలేదు" అని స్పష్టపరచినారు. మన దేశములో కాంగ్రెసు అధ్యక్షతవహించిన మహమ్మదలీ వంటివారే "నేను మొదట ముసల్మానునీ తర్వాత హిందూస్థానీ" అన్నారు. "కుష్ఠరోగియై నీచుడైన ముసల్మాను నాదృష్టిలో మహాత్మా గాంధీ కన్నఎక్కువ" అన్నారు పై మౌలానా మహమ్మదలీగారే. జపానులో మరీ ఆశ్చర్యకరమైన ఆచారాలున్నవి. ఒక కుటుంబములో తండ్రి బౌద్ధుడు, తల్లి క్రైస్తవి, తాను ముసల్మాను తన భార్య కన్ఫ్యూకియన్!

ఎంతటి సామరస్యము! ఎంతటి సహనము!! ఇది మన భారతదేశంలో ఎన్నడైనా సంభవమగునా? పాకిస్తాను కున్న అవలంబనమును బట్టి ఇది అసంభవం అని చెప్పవచ్చును.

ఇక హిందువులకుమాత్రం దేశభక్తి కలదా? అనిన అదియు స్పష్టమగుటలేదు. వారిలో అస్పృశ్యతయెంతవరకు పోవునో, వారిలో ఎచ్చుతచ్చులు, నానా మతశాఖలు, పరస్పరద్వేషాలు ఎంతవరకుండునో అంతవరకు వారిలో దేశభక్తి లేదన్నమాట. ముఖ్యముగా ఎంతవరకైతే రాజకీయములో ప్రాధాన్యతనిచ్చి సాంప్రదాయిక దృష్టితో భారతీయులు వర్తించుకొనుచుందురో అంతవరకు మనకు సంస్కృతిలేదు. కావున ఈబోధ చేసినందులకు అమెరీగారికి కృతజ్ఞత లిచ్చుచున్నాము. కాని మేమాచరించుకొనుటకెట్లు సిద్ధంగా చేయదలచుకొంటే బ్రిటిషుప్రభుత్వమువారు చేయగలరు. అదెట్లనయ్యా అని మమ్ముదుగవలసిన పనిలేదు. ఇంగ్లీషు ... (యుని ... మాకు ... తెలి)యునా? వారే ... కూడా చూపుచు సమస్తలని మాత్రం గట్టిగా చెప్పగలము. అమెరీగారిప్పుడొక్క ఉపాయం సూచించినారు. "యువకులం

ఆపజయముమువల్ల జర్మనుప్రజలు నాశమగుదురు

ఆయుధనిర్మాతలముందు హిట్లరుఉపన్యాసము

బర్లిను, డిసెంబరు ౧౦

యాలమంది సాతిమహానాయకులు పరివేష్టించియుండ, ఉన్నతమగు వేదికపైనెక్కి హిట్లరు జర్మను ఆయుధ నిర్మాతలయెదుట తీవ్రముగా ఉపన్యసించుచు బ్రిటనుపై క్రోధావలమును వెళ్లగ్రక్కెను. ఐరోపాఖండములో జర్మనీవారాక్రమించిన దేశములనుండి జర్మనులను వెడలగొట్టుట కష్టతరముగాని కాదని ఆయనచెప్పెను. ఐరోపాఖండములోనికి రానీయకుండ ఇంగ్లండుప్రయత్నించునో ఇంగ్లీషువారు మరల జర్మనులతో యుద్ధమునకు తలపడవలసియుండునని యుతరచోటమనము ఈయుద్ధములో ఓడినచో, జర్మనుప్రజలు నాశనమగుటతటస్థించుననియు ఆయనచెప్పెను.

ప్రపంచములో తమకు రావలసిన భాగము యెట్లు రాకుండచేయబడెనో హిట్లరువివరించుచు, ఈసందర్భములో ఇటలీనిగూర్చికూడ ప్రస్తావించెను. భూమిఖండములో ఇటలీ అనేక చిన్న రాష్ట్రములుగా విభజింపబడెననియు, మధ్యధరాసముద్రములో అగ్రస్థానమును ఇటలీపొందజాలకపోయెననియు ఆయనచెప్పెను. గ్రీసు, రష్యా, జపానుదేశములవిషయమై ఉపన్యాసములో ప్రస్తావనచేయక ఒక్క బ్రిటనుమీద నే హిట్లరుతనదృష్టిని కేంద్రీకరించెను.

ఈదేశము జయించుటా, ఆదేశముజయించుటా అనుఅంశముకంటె గొప్పసమస్య ఈపోరాటమునందు తేలవలసియున్నది. ఈ పోరాటమునందు రెండుప్రపంచములొండొంటితో ఢీకొనిపోరుచున్నవి. అని హిట్లరుచెప్పెను. మెల్లగా హీనస్వరమున మాటలాడుచు హిట్లరు బ్రిటిషు సామ్రాజ్యముయొక్క విస్తీర్ణమునుగూర్చి ప్రస్తావించెను. ఒకచదరపు కిలోమీటరులో ౧౪౦ మంది జర్మనీవారు నివసింపవలసివచ్చెను ఇతరదేశములలో ఒకచదరపు కిలోమీటరుకు ౧౦ మందియున్నారు, మరికొన్నింటిలో ఒక్కడు మాత్రమేయున్నాడు. అనిఆయనవివరించెను. జర్మనుప్రజలు ఏకమగుట ప్రపంచమునకిష్టము లేదు. జర్మను ఏకమగుచో తమకొక్క ఉక్కుపిడికెదురని వారికిభయముఅని హిట్లరు ఆక్షేపించెను.

బ్రిటిషుపత్రికలు బ్రిటిషు సామ్రాజ్యమునకు అపకీర్తికలిగెనని యన్నమాట నిజమే. ఎందుకనగా, జర్మనీలో వ్యాపించిన భావములు తుడిచివేయబడవనో సరి బ్రిటిషుప్రజలలోకూడ వ్యాపించును అని ఆయన చెప్పెను. ఆయుధ విసర్జనమునకై తాను కావించియుండిన ప్రయత్నములను హిట్లరు పరియొకసారి వర్ణించి, ఈ యుద్ధము తప్పదని నేను గ్రహించితిని ఇతరులు కాంక్షించి వృథగింపకపోయిరి. అని చెప్పెను. జర్మనీకంటె ఇంగ్లండు తక్కువను భావము తనయందెవరు మాట అబద్ధమనిచెప్పుచు, యుద్ధమును తప్పించుటకు తాను చేయగలిగిన దంతయు చేసితిననియు, పదేండ్లవరకు యుద్ధము కావలెనని చర్చిలుకోరగా నది యతనికి లభించెననియు హిట్లరుచెప్పెను జర్మనీవారు ఆక్రమించుకొన్న దేశములనుండి వారిని వెడలగొట్టు నెవ్వరివశముగాదు. జర్మను యోధుడెచటకు పెట్టినకాలును మరెవ్వరును కదల పెట్టజాలరు. అని ఆయన గర్జించెను

తమకు తప్పక చేకూరు విజయములు మాత్రమే జర్మనులు కోరుటలేదు. సైనికావసరములనుబట్టి సామునడచెదరు అనిఆయనచెప్పెను "తుదినిర్ణయమునకు సమయమువచ్చును. ఆసమయమునుచేయు జాగ్రత్తతో నిర్ణయింతుము. అనిఆయనచెప్పెను.

ఉపన్యాసమును ముగించుచు యుద్ధములో తోడ్పడిన కార్మికులను, కర్షకులను, స్త్రీలను హిట్లరు అభినందించెను "యుద్ధము ముగిసినతరువాత క్రొత్తపనులకు అవకాశము కలుగును. అప్పుడు ఫిరంగులనిర్మాణము అగిపోయి ప్రజలకు కావలసినపదార్థములను తయారుచేయుట మనము ప్రారంభింతుము" అని ఆయనచెప్పెను.

హిట్లరు ౧ గంట ౪ఽ నిమిషములువరకు మాట్లాడెను. ఫీల్డుమార్షల్ కైటెలు, గోరింగు, రెయిడేరు, డా॥ గోబెల్సు, జర్మను లేబరుపార్టీ నాయకుడు డా॥ లే గారుమున్నగువారు సముఖముండిరి. ౧౦॥ అడుగులయెత్తుగల ఉక్కుకడ్డీలపై నిర్మింపబడిన వేదికనుండి హిట్లరు ఉపన్యసించెను.

—

తాలెయ్యండి" అనివారన్నారు. యువకులును, వృద్ధులును లేచినారు కాని వారు, జెయిలుబాలు పట్టినారు. ఈయుద్ధమునుండి తొందరగా వారిని అమెరీగారు మరలింతురుగాక!

దీని భావమేమి?

దీనిభావమేమి తెలియుటలేదన్నట్లుగా మన స్థానికశాసన సభలోని బాల్యవివాహనిషేధ శాసనానికి పట్టినగ్రహచారమేమో మాకర్థంకాలేదు. బాలికలకు ౧౪ వండ్లలోపల పెండ్లిచేయగూడదను శాసనమును ప్రవేశపెట్టినశ్రీయుతముల నరసింగరావుగారు ఇప్పుడు ౧౦ వండ్లలోపల బాలికలకు పెండ్లికూడదను సవరణను ఒప్పుకొని సనాతనులును అనుగ్రహించుచున్నారు. నానాటికి తీసికట్టు నాగంభొట్లు అన్నట్లుగాఉన్న దీవ్యవహారం. తమచిత్తు శాసనానికి శాసనసభలో ఆశ్రయంలేకపోతే ఉపసంహరించుకొనవచ్చును లేదా ఓటుయిని సంపాదించవచ్చును. కాని యీపతనం సహింపరానిది. ఈ నాడు కావున్న మరొక నాడు ప్రజాభావాలన్నింటికోసనాడే ఈశాసనం తేవచ్చును. అయితే శాసనసభ వారైనను తమఅభిప్రాయములను వ్యక్తపరచలేదు ఎక్కువమంది ... ఆ నిక్కచ్చి తీర్పు చెప్పుతామనికాని ప్రకటించియుండలేదు. కేవలం హిందూనంబంధశాసనమైయున్నాక సభ్యులభిప్రాయమియ్యవచ్చునా? అనునది ముఖ్యాంశముగా నున్నను మావిలేఖరి తెల్పినదానిని చూడగా ... ఉంగీకరించిన సవరణ శాసనమును బాల్యవివాహనిషేధ శాసనము అని అనకుండు కాక దానికి బాల్యవివాహనిర్బంధశాసనము అను నామకరణముచేసి శాసనసభ్యులును, సనాతనులు ఆనందింతురుగాక.

—

నవపరి

నవపరి విద్యార్థులచేతివల్లరికి ఫలితంగా పాపం పాఠశాలయొక్క ప్రధానోపాధ్యాయులవారికి (Head Master) మార్పు అయింది.

—

హైదరాబాదు పురపాలక సంఘము (అలీఫ్) శాఖకు అభ్యర్థి

—

చంద్రపాలుగారికే మీఓటు ఇయ్యండి!

౯-౩-౫౦ ఫ.

మార్కు (శాఖ)అలీఫ్, బల్దియాపతాన అభ్యర్థిగా శ్రీయుత చంద్రపాల్ గారు నిలిచియున్నారు. వీరుప్రజాహితకార్యములలో తమజీవితము ధారపోసినవారు. వీరికి హల్కాలోని వారందరును తమతమఓట్లను ఇయ్యవలెనని మా అభిప్రాయమైయున్నది. ఆ విధంగా ఓట్లనిచ్చినచో ఒకఉత్తమప్రజాహితకర్తయుని ప్రజాసేవ, వారిత్యాగాన్ని మీరందరును అభిమానించినవారని స్పష్టపడగలదు.

ఇట్లు
బొజ్జం నరశింలు
కిషన్ సింగ్ పూజారి
బాలారాం పంతులు
రాంరెడ్డి గుత్తేదారు
బి. నారాయణ
ముదిరాజ్.

—

రాంగోపాల్ మిల్లు అల్లరి

—

ఒకకుక్క ఆట, దానికిఅడ్డంవస్తే ఒక కూలీవాడు దాన్ని కొట్టినాడట. వాడు గుల్బర్గానుండివచ్చినకూలీ,దానిపైనక్షణంలో కూలివానికి కోపం వచ్చింది. ఇద్దరువాదములాడుకున్నారు. వీరికిద్దరికొన్నమాటి మరికొందరుకూలీలు చుట్టూగుమిగూడారు, వారున్నూవాదంలో పాల్గొన్నారు. రంగెక్కింది. తక్కినకూలీలంతా ఏమది ఏమదిఅంటూ ఎగబడినారు. మిల్లుఅధికారులకు భయమైంది. ఫోనులో పోలీసువారికి "రండయ్యా, మాకు సహాయంచేయండి" అని తొందరపెట్టినారు. అంతలోపలనే మాటలనుండి చేతులలోనికిదిగింది వ్యవహారమంతాను! పోలీసువారువచ్చేవరకే ౫౦మందికిబాగా గాయాలుతగిలినవి. ౪౦గురికి సాధారణంగా గాయాలు తగిలినవి.

అయితే యింతకథ కుక్కకొరకే జరిగిందా? కుక్కపైప్రేమఉండే జంతుహింసా నివారకసంఘసభ్యులుగావీరొక్కరున్నా లేరు. మరి యింతటిసాహసములలో ౫౦ మందికి తలకాయలు బద్దలుపగిలెను? దీనికి కథవేరేఉంది. మిల్లులో కూలీలలో కొందరికి బుద్ధిచెప్పేదానికోసం గుల్బర్గానుండి కొందరుకొత్తకూలీలు ఏర్పాటైయున్నారట. దానిపై కూలీలలో రెండుపార్టీలేర్పడ్డవి. అధముగా గుసగుసమంటూఉండేవారు. ఇంతలోకుక్క అడ్డమువచ్చింది. కథతెంపలేసింది, ఏదోసందు దొరికింది. వాదించుకొన్నారు. పరస్పరంకొట్టుకొన్నారు. పోలీసులువచ్చినారు. శాంతిస్థాపించినారు. మిల్లు రెండుదినాలు బంధింపబడింది.

—

వైద్యశాస్త్రము

జ్వరమును ఎదరించుము

జ్వర బాధితులకు గట్టి సమ్మతము

సకల జ్వరవిముక్తు ... గాదమ్మనుగాని ఆటు తరువాత గలుగు బాధలకు లోనగుచున్నారని డాక్టరు లీవిషయమును గ్రహించియున్నారు. శరీరఉష్ణత హెచ్చుట, భరింపనంతటి తలనొప్పి, సర్వాంగములలో నొప్పి, ఇవన్నియు కలుగుటకు కారణము జ్వరపు విషము రక్తములో చేరి, స్నాయువులలో ప్రవేశించి నరములను, మాంసకండరములను బలహీనముగా చేయుటయే.

దీనినుండి విముక్తులగుటకు మంచి ఆహారము అత్యావశ్యకము అయితే, జ్వరమువల్ల కడుపు నిర్బలమగుటచేత ఏమియు ఆహారము భరింపజాలరు. తగినట్టి ఆహారమేదో దానిని ఇచ్చిన రోగు ... సహింపగలరని శాస్త్ర పరిశోధకులు గ్రహించి యున్నారు ... దీనిలో సత్తువనిచ్చు పదార్థములుండి. త్వరలో జీర్ణమై సకలావయవములకు శక్తినిచ్చును. జీర్ణశక్తిని ఏలాటి ఆపాయము కలుగక. లేరడ కాంక్షను తగ్గించును ఇందుకై సాధారణముగా అన్ని ఆస్పత్రులయందు దీనినే జ్వరబాధితులకు సిఫారసు చేయుచున్నారు.

బెంగాలులో నిరశనవ్రతముల వ్యాప్తి

హిజ్లీ జైలులో నా సుభూతి ఉపవాసాలు

కలకత్తా, డిసెంబరు ౯

"ప్రెసిడెన్సీ జైలులో నిరశనవ్రతము గావించుచున్నవారియెడల సానుభూతి తెల్పుటకు గాను హిజ్లీ స్పెషలు జైలునందలి ౩౧ మంది సెక్యూరిటీ కేసు ఖైదీలు డిసెంబరు ౭వ తారీఖు ఉదయమునుండియు నిరశనవ్రతము ప్రారంభించిరి ఇంక ౫గురు అనగా మొత్తము ౩౬ మంది తమ ఉపవాసము ౫౪ గంటలవరకు జరుగునని ప్రకటించిరి" అని నేడు గావింపబడిన ప్రభుత్వ ప్రకటనము తెలుపుచున్నది మరియు ప్రకటనలో ఈ క్రిందివిషయము కలదు "డిసెంబరు ౨వ తారీఖు నుండియు ప్రెసిడెన్సీ జైలులో నిద్దరు సెక్యూరిటీ ఖైదీలు ఉపవాసములు ప్రారంభించిరి అనగా ఈ జైలులోనిప్పటికి ౧౭ మంది నిరశనదీక్షలోనున్నారు. వీరిలో ౧౬ గురికి జైలు ఆస్పత్రిలో చికిత్స చేయబడుచున్నది. వీరిలో ౧౫ మందికి బలవంతముగా ఆహారము పెట్టబడుచున్నది, శాసనసభ్యుడగు ప్రతుల్ గంగూలీగారును మరిద్దరును చాలబలహీనముగానున్నారు తక్కినవారి స్థితి స్థిరముగానున్నది. శ్రీ ప్రతుల్ గంగూలీగారు తీవ్రమైన రక్తపుపోటువలన బాధపడుచున్నారు వారికి తలతిరుగుచున్నది వారిస్థితి కొంత ఆదుర్దాకు కారణమగుచున్నది. వారికి ఎక్కిళ్ళు వచ్చుచున్నవి, ఆహారము యిమడదు, ఎదురురొమ్ముమీద వారికి నొప్పిగానున్నది.

అలీపూరులో ౧౫ మంది నిరశనవ్రతము చేయుచున్నారు. వీరిలో ముగ్గురు జైలు ఆస్పత్రిలోనున్నారు. వీరు చాల బలహీనముగానున్నారు.

సీతారాముల వివాహకాలము

(౭వ పేజీ తరువాయి)

సర్గ. ౪౭ శ్లో. ౪. అనగా "నేను పెండ్లియైనపిదప మామగారగు నిక్ష్వాకులయింట పండ్రెండు సంవత్సరములు సమస్తమైన భోగపదార్థములను సమృద్ధము గాబడసి పతితోడ మనుష్య అనుభవించు భోగములనెల్లననుభవించుచుంటిని" అనియాప్రకారము తెల్పెను.

ఇదే ప్రకరణమునందు రామునికి "పంచవింశక" యనుదానినిబట్టి ౨౫సంవత్సరము లవయస్సు ఆయినరాముడు అరణ్యంప్రవేశించుసమయము ౧౮ సంవత్సరముల బాలుడని తెలుచున్నది.

సీతచెప్పినచొప్పున రాముడు పన్నెండు సంవత్సరములు ... అన్ని మీరి సీతతో కాలము గడిపెను ... "... చక్రవర్తిని తేవజా ..." అనుమాట ... వనమునకు పోయెను ... వనకేగుసమయమున "రాముడా నీవుపుట్టినదిమొదలుకొని యిప్పటికి పదునేడు సంవత్సరములుగా" ని చెప్పెను. దీనిని బట్టి చూచినచో రామునకు (౧౭-౧౨-౨-౨౫) అయిదవయేటనే వివాహము జరిగెనని తేటపడుచున్నది ఇంతేకాక ఇందలి విషయములింకెన్నియో గూడనచ్చటచ్చట పరస్పర భిన్నభావములుకలిగియున్నందున, యిందలి శ్లోకములను ప్రమాణముగా గొనుటకేరికైనను సందియమనితోచుచున్నది. కావున ఇకనైనను మా శాస్త్రిగారు పామరజనులను మోసగించక అసత్యప్రచారమువీడి సదా సత్యాన్వేషణముకై ప్రయత్నింతురుగాక

ఇట్లు

వి. యస్. దీనబంధు.

మైసూరు పురపాలకసంఘపు ఎన్నికలలో కాంగ్రెసు విజయము

మైసూరు డిసెంబరు ౯

మైసూరు నగరపాలకసంఘమునకు నేటు కాంగ్రెసువారు నిలిపి ౨౭ గురిలో ఒక్కరును గూడ ఓడిపోకుండ గెలిచినట్లు నేడు ప్రకటింపబడిన ఫలితములవలన తెలియుచున్నది.

మహారాజశ్రీ, శికింద్రాబాదు సివిల్ కోర్టు ముందు ... S.C. Suit No 1263/1940

శివసరసుందరమ్మ — వాది

ఎదిరి

మగ్గిరాజు దశరథరామయ్య — ప్రతివాది

నోటీసు

నెం. 6431/A Ahmad shrif street శికింద్రాబాద్ యింటి బకాయికిరాయ రు 50-(ఏబది రూపాయలు) కు వాది ప్రతివాదిపైన దావా దాఖలు చేసియున్నది. సదరు ప్రతివాది సమనులు ... 3-1-1941 తారీఖు ... గాన ప్రతివాది స్వయముగా 11 గంటలకు కోర్టునకు హాజరై తన ఆక్షేపణ చెప్పుకొనవలయును లేనిచో expartee గా డిక్రీ యివ్వబడునని తెలుసుకోవలెను.

(Byorder)
B. Narahari Sastri
వాకిల్.

శికింద్రాబాదు
తా. 13-12-40.

Life Assurance is the only means whereby one can by easy periodical payments provide with certainty, an amount one considers sufficient to ensure FINANCIAL INDEPENDENCE for oneself in one's old age and/or for one's dependents.

Every Year thousands of discerning persons lay the Foundation Stone of ECONOMIC INDEPENDENCE for themselves in their old age and/or for their dependents after them by insuring their lives with

"The Oriental"

the strongest and most popular Indian Life Assurance Company.

DO NOT DELAY

Take out an "ORIENTAL" Policy Today.

Write for Particulars to

D. D. Mehta Esq., Acting Branch Secretary Oriental Life Office, Maharashtra Girls Education Society Buildings, Laxmi Road, POONA CITY	N. C. Varma Esq., M. A. Inspector 923 Gulbag Abid Road Hyderabad Dn

Other cash collecting arrangements in the Dominions—Secunderabad & Nanded—Imperial Bank of India Warangal, Aurangabad, Jalna-Central Bank of India Ltd.

"ORIENTAL"

Govt. Security Life Assurance Co., Ltd

Established :-1874. Head Office Bombay.

Manager :-H. EDWIN JONES, F. A., S. I. A.

జాగీరులు

గ్రంధకర్తలు:

సూరవరము ప్రతాపరెడ్డిగారు, బి. ఏ., బి. యల్.

ఉమ్మెత్తల కేశవరావుగారు హైకోర్టువకీలు

ఇది —

- ౪౦ పేజీలపుస్తకము
- రెండురంగుల ముఖపత్రము
- ౨౦౦౦ జాగీర్ల స్థితిగతులు
- జాగిర్దార్ల అధికారములు
- జాగిర్దార్లు అక్రమముగా వసూలుచేయుచున్న పన్నులు
- పన్నులు మాఫీవున్న వస్తువలపట్టీ
- ప్రభుత్వమువారి గస్తీలు
- ప్రజలకు జరుగుచున్న అన్యాయములు

మొదలగునని అనేకవిషయములుకలవు. ప్రస్తుతముకెల ౨ కి—అణా వె. రెండు అణాల పోస్టుబిళ్ళలు పంపవలెను.

కె పి గుప్త
మేనేజర్


అణా గ్రంథమాల

౩౬౭-౧౧ తుమ్మబజారు హైద్రాబాదు దక్కన్

కావలెను


అన్నిరకముల రంగులవిషయములో వ్యాపారము సమకూర్చుటకు అనుభవముగల్గిన కాన్వాసర్లు కావలెను. దరఖాస్తులు యీ క్రిందివారికి పంపండి

చందూలాల్ టి. పారెఖ్
కింగ్ వే, శికింద్రాబాదు



మేకుకొట్టినట్లు బాధలు


మీకు శరీరముపంచుచ్చటనైన బాధయున్నదా? ఒక నరముమాత్రమేనా లేక దేహమంతయునా? అనవసరముగా ఎందుకు బాధపడెదరు? వాపులు, బాధలు, తీపుపోటు, కాళ్లనొప్పులు, తలనొప్పి, చెవినొప్పి, పండ్లనొప్పి మొదలైన కండరముల బాధలన్నియు వి. టెల్సు ఓరియంటల్ బాం ఉపయోగించిన తోడనే మాయమై స్వస్థత చేకూరును 50 సంవత్సరముల నుండి నొప్పులకు బాధలకు అమూల్య ఔషధమని ఘనతగాంచినది. వేలకొలదిమందికి బాధా నివారణమైనది. మీరెందుకు వ్రాయరు! ఈరోజే ప్రయత్నించండి. అంతటాఅమ్మబడుతుంది.





లిటిల్సు

ఓరియంటల్ బాం

'ఉదయాది అశక్తత' తోబాధపడుచు ఆంధ్రవిద్యార్థి యొకడు పరీక్షయందు అపజయమునొందుస్థితివరకు వచ్చెను.









మీరు అశక్తత, నిరుత్సాహము, చైతన్యరహితులుగానున్నారా? అలసటతో లేచెదరా?

"ఉదయాది అశక్తత" నుండి రక్షణ పొందుడు.

హార్లిక్సు నుసేవించుడు.

అమెరికాలో గాంధీజీ జన్మదినోత్సవము

రూజ్వెల్టు సతీగారి సందేశము

అమెరికాలో "ఇండియాలీగు" అను సంఘము ఒకటి ఉన్నది. ఆ సంఘము న్యూయార్కు నగరములో కౌన్సిల్ క్లబ్బులో గాంధి మహాత్ముని జన్మదినోత్సవమును జరిపించినది. ఆ లీగు అధ్యక్షుడగు హెచ్.కె. రాఖితుగారు గాంధి మహాత్ముని గుణములను కీర్తించి మిస్టర్ ... గారిని, వారి సతిగారిని, మహ్యాదం హెచ్. డబ్ల్యు బౌల్టర్ గారిని, యస్. కె. మరాఠే సతిగారిని, యు. యస్. బెనర్జీగారిని కవీంద్ర రచితమైన "జనగణమన" అను గీతమును పాడుటకై కోరెను. ఇట్లు కార్యక్రమము ప్రారంభించిన తర్వాత అమెరికాలో రేడియో వ్యాఖ్యాతయని చెప్పబడు క్విన్సీహవా గారు కార్యక్రమము నడిపించిరి.

"ఇండియా చేంబర్ ఆఫ్ కామర్సు" ఉపాధ్యక్షుడగు సర్దార్ జె. జె. సింగు గారు ఉపన్యాసకులలో మొదటివారు. వారు మహాత్ముని ప్రశంసించుచు గాంధీజీ నవ్యభారతదేశ నిర్మాతయు సృష్టికర్తయునని చెప్పి అట్టి మహాత్ముని భారతదేశము ప్రతిక్లిష్టసమయమందును నాయకునిగ గోరుట యుక్తమేనని చెప్పిరి.

పూర్వము భారతదేశములో మిషనరీగా పని చేసియుండిన డాక్టర్ జె. హోమ్సు గారు గాంధిమహాత్ముని శాంతి పద్ధతులను అనేకములైన నేటి కార్మికవివాదములను రాజకీయ వివాదములను పరిష్కరించుటకై ఎట్లు ఉపయోగింపవచ్చునో సూచించిరి.

"ఇన్సైడ్ ఏషియా" అను గ్రంథమును రచించిన జాన్ గంథర్ గారి సతి ఇప్పటి విషాదకర ప్రపంచస్థితిమూలములను వివరముగ వర్ణించెను. భారతదేశములో రాజకీయ ప్రతిష్టంభనమును తొలగించుచు గ్రేటుబ్రిటను సాధకరమగుటయే గాక ఆ రెండు దేశములును కలిసి పని చేయుటకు తోడ్పడగలదనెను. దానివలన నేను ప్రజాస్వామికమున కెంతో లాభముండునని ఆమె చెప్పెను.

ఈ నాస్తిక యుగములో భగవంతునియందును, మానవునియందును క్రీస్తు దేశమందు నుతనముగ అవిశ్వాసము బలపడుటను గాంధిగారి నడవడి అధికతరమైనదానికంటె గొప్ప కానకమని డాక్టర్ జాన్ హేమ్స్ హోమ్సు గారు చెప్పిరి.

అమెరికాలో మితవాద ముఖ్యులలో నొకరైన ఆస్వాల్డు గ్యారిసన్ విల్లార్డు గారు గాంధి మహాత్ముని గుణములను చాల గొప్పగ ప్రశంసించిరి. వారు గాంధిమహాత్ముని తత్వముతో తమపూర్వుల సంబంధమును వర్ణించుచు, టాల్స్టాయి తన ఆత్మను ప్రేరేపించిన గొప్పతారలలో విల్లియం లాయిడ్ గ్యారిసన్ ఒకరని ఒప్పుకొనినయు ఉనిగినిరి. అట్టి టాల్స్టాయి గారికన్నా గాంధీజీ గొప్పవారని చెప్పుచున్నారని విల్లార్డుగారు చెప్పిరి. మానవుడు జీవించవలయునన్నచో గాంధి మహాత్ముడు ఆచరించెడి ఉన్నత పద్ధతులని అవలంబించుటయే శ్రద్ధతో తొలి మార్గమని యున్నారు.

"ఇండియారిసర్చి బ్యూరో" అను సంస్థ యొక్క డైరెక్టరగు డాక్టర్ అనూపసింగుగారు ఉపన్యసించుచు గాంధిమహాత్ముడు జనులబాధలను తనవిగా భావించి మతము నకును ప్రజాస్వామిక విధానమునకును క్రొత్తగా ప్రాణము పోసిరని చెప్పిరి. మరల క్రియలకును ఉద్దేశములకును భేదమును తొలగించుటయే గాంధిగారు తాము చెప్పినదాని ప్రకారము నడుచుకొనుచుండుట అని సింగుగారు చెప్పిరి.

గ్రంథకర్తయగు యూ. మ్యాంపిల్డు గారు ఉపన్యసించుచు వారు భారతదేశములో తాము ఉండుటను ప్రారంభించినపుడు మొదటగలిగిన అనుభవమును గురించి చెప్పిరి. తాను మొదట భారతదేశమును అసహ్యించుకొంటినని కాని నెమ్మది నెమ్మదిగా ఆదేశము తన నాకర్షించెనని, అందుపైన నురెండు సారులు ఆదేశమునకు పోయితినని యూ. మ్యాంపీల్డు గారు చెప్పిరి. ఇంకను అనేక పర్యాయములు పోగలనని చెప్పిరి. తాను వ్యవసాయకుడనైనందువలన తనకు గాంధిగారి గ్రామోద్ధరణ విధానము చాల ఆకర్షకముగనుండెనని, ఈయన దానంతరము సామ్రాజ్యకాంక్ష తత్వము యొక్క చెమట కణములను స్వార్థపరతయు వర్గభేదములునులేని ప్రపంచవ్యవస్థ ఏర్పడవలెనని చెప్పిరి.

రూజ్వెల్టుసతిసందేశము

తర్వాత రాఖిత్ గారు అమెరికా అధ్యక్షుడగు రూజ్వెల్టుగారిసతీమణి పంపిన కింది సందేశమును చదివిరి: "గాంధి మహాత్మునివంటి గొప్పవారాయకునికి అభివందనములు పంపుటయనగా నాకు సంతోషముగానున్నది. వారి జన్మదినోత్సవము ఆనందప్రదసమయముగ నుండగలదనియు వారి ఆశయములు వారిని చేరగలవనియు ఆశించుచున్నాను."

ఇంకను ప్రసిద్ధులయిన అమెరికనుల అనేకులు గాంధిమహాత్మునిగూర్చి పంపిన అభినందన సందేశములు చదువబడినవి. గొప్పనవలారచయిత అప్టన్ సింక్లేర్, నోబుల్ బహుమతిపొందిన భౌతికశాస్త్రజ్ఞులు డాక్టర్ కాంప్టన్, డాక్టర్ మిలికేన్, అమెరికాలో గొప్పజాతీయయోపన్యాసకుడగు డాక్టర్ హ్యారీ హుబర్ట్ గారలు సందేశములను పంపియుండిరి.

'టమాటో గుణ విశేషములు'

(డాక్టర్ వి. ఆర్. రామకృష్ణాశాస్త్రి శర్మగారు)

కొలంబియా యూనివర్సిటీ అమెరికా ప్రొఫెసర్ గారొకరు తమ నూతనరచనయందు టమాటో పచ్చిగనున్నను లేక ఉడకబెట్టినదైనను విటామిన్ ఏ(A) మరియు విటామిన్ బి(B) యొక్క ప్రముఖ్యతవలన ఆంతే తూనికగల పాలు మరియు లోబిసూపు తుల్యమైనదని మరియు విటామిన్ సి(C) యొక్క గణన చేత నారింజ మరియు నిమ్మపండ్లకు సమమైనదని వ్రాసియున్నారు.

టమాటో మరియు పాలకూర యొక్క ప్రతిపరిమాణములలో సమతూకముగల వెన్నలో సహితము లేనంతటి ఏ(A) విటమినులు గలవు.

ఇవి పచ్చిగనైనా భుజింపబడును. చికాగో (అమెరికా) లో ఒక పిల్లల హాస్పిటలుకు దానిని ఆ అమెరికాదేశస్థులు పిల్లలకు టమాటో సమనిత్తు మరియు పిల్లలపోషణ మరియు వారిశరీరము యొక్క లోపలి పరిశుభ్రతకొరకు టమాటో సాధారణముగా యొసగును తలంచనంతట లాభకారియగు ఓషధియని ఇంచార్జి డాక్టరు గారనుచున్నారు.

ఇతరస్థలములలో కొంద రోగులకు విటామిను ఏ(A) యొక్క లోపమువలననే బాధ కల్గుచుండెను. టమాటో రసమును దినుచుండుటచేత బాగుపడెను.

ఆ మెరికా దేశస్థుడొకడు టమాటో మరియు దానిరసమునకు ఇతర ఏ భోజ్యపదార్థమునకును లేనిరోగము నెదురించుశక్తి గలదని వ్రాయుచున్నాడు. కాని జనులిట్టి సులభసాధ్యమగు శాకపదార్థముయొక్క లాభమును విశ్వసించకుండుట ఆశ్చర్యమును గొలుపుచున్నది.

జ్వరగ్రస్తులయినవారికి సహితము టమాటో రసమునివ్వవచ్చును. ఎందుకనగా దీనిలోనున్న స్వాభావిక తేజాబులు జ్వరమును నివారించును మరియు ఇతరశక్తులకన్న యిది లాభప్రదమని నిక్కము.

టమాటో రసము ఎలుకలకైనె వయసువారికి సుదుసలకును లాభదాయకమని ఒక పరిశోధకుడు కనిపెట్టియున్నాడు. ఇందుమూడు (3) స్వాభావికమయిన తేజాబులున్నవి. (1) సెట్రిక్ అసిడ్ (అ(సైట్రి)కామ్లము) ఇది నిమ్మపండ్లలో మరియు సంత్రాలలో నుండును. (3) ఫాస్ఫారిక్ ఆసిడ్ (ఇది బలవర్ధకమయిన తేజాబు) తరుచుగా శాకఫలాదులలో లభించును.

ఇదిగాక టమాటోరసమును భోజనముతో సేవించినయెడల ఆకలి హెచ్చును మరియు ఆహారము బాగుగా జీర్ణమగును. మరి బహుమూత్రరోగమునకయితే సమస్తశాక ఫలమూలములలో టమాటోను మించిన ఆహారరూపకమయిన ఔషధమేదియునులేదు. మరికొందరు ఆస్తమాలకు మరియు శ్వాసకుహ్రమునసహితము దీనిని సేవించవలెను. స్థూలకాయమును పోగొట్టుటలో టమాటో సమస్త ఆహారములలో శ్రేష్ఠమయినది.

అమితముగ త్రాగుబోతుతనము వలన శరీరము నందుద్భవించెడి చెడిన పదార్థములను మరియు విషపదార్థములను టమాటో మరియు వాటిరసము శరీరమునుండి వెడలించును. అందువల్లనే కొందరు చికిత్సకులు సారాయిత్రాగువారికి మరియు తదితర మత్తుపదార్థముల నలవడిన రోగులకు చాలినంత టమాటోరసమును త్రాగించెదరు.

బలవర్ధపదార్థముల అధికముగా మెక్కి వ్యాయామము చేయకున్నచో దీనివలన నారోగ్యము ... టమాటోరసముచే దూరమగును. టమాటోలో ... మరియు దీనిలో ... ఫాస్ఫరస్ (భాస్వరము) పొటాస్ సున్నము మెగ్నీషియా సోడా గంధకము క్లోరిన్ మరియు లోహములుపహితము ... మరియు ... ఇనుము ... గారి

'నవాబుదగా,'

పరికొందరు అరెస్టు

కర్నూలు డిసెంబరు ౪

"నవాబు దగా" అనుశీర్షిక క్రింద ప్రకటింపబడిన కేసులో హైదరాబాదు మోసగాండ్రు కర్నూలుపట్టణనివాసియగు అయితా వెంకట్రామయ్యశెట్టిగారినుండి రూ 10000లు తీసుకొని మోసగించినసందర్భమున కర్నూలుపట్టణ ఇన్స్పెక్టరగు ఖాన సాహెబు ... సాహెబు విచారణచేయుచు పరికొంత సమాచారము తెలియవచ్చెను.

హాబీబ్ హీసాఅను అరబ్బీవర్తకుని మోసముచేసినందులకుగాను హైదరాబాదులో అరెస్టుకాబడిన మహ్మనూర్ కుద్దీ అను వతనిని కర్నూలులో మోసపోయిన వ్యాపారస్థుడగు అయితా వెంకట్రామయ్యశెట్టి తనదగ్గరకువచ్చిన మనిషిగా గుర్తుపట్టెను. మహ్మనూర్ కుద్దీ అరబ్బీవర్తకునియింటిలో వదలిపెట్టిపోయినసామ్ములు తనదగ్గరకుతే డిజాపబడినసామ్ములాగునే నున్నగని మూడ వెంకట్రామయ్యశెట్టి తెలిపెను. ఇన్స్పెక్టరుగారు ... నపోలీసువారి సహాయముతో శికందరు యార్ ఖాన్, మునాదు యారుఖాను లక్ష్మీనారాయణశెట్టి గార్లయిండ్లు సోదాచేసికొన్ని కొగితములు వస్తువులను తమ స్వాధీనము చేసుకొనిరి.

ఇన్స్పెక్టరుగారి అమార్కిలో కర్నూలు వ్యాపారస్థునిదగా చేసిన విషయములో మహనూరికుద్దీ టి. లక్ష్మీనారాయణశెట్టి (బుక్ సెల్లర్ టి. బాలనాగయ్య అన్న) మహ్మదియార్ ఖాన్ ... ఖాను (హైదరాబాదు జాగీరుదార్లు) మీరటుదావూదుఅలీఖాను రాజయ్యగార్లు ఏకంగా కలిసిపనిజేసిరనియు అఘురుసెంపడిన ... పోలీసులకు దొరకక పరారిగా నున్నారని తెలియుచున్నది. కర్నూలులో "నవాబు" అనిచెప్పుకొని మెలిగినవాడు దావూదుఅలీఖానుఅనియు అతనికి నౌకరిగా నటించిన వాడు రాజయ్యఅనియు తెలియుచున్నది. కర్నూలువర్తకునినుండి తీసుకొనిన రూ 10000లలో రూ 2100 దావూదు అలీఖాను తీసుకొనెననియు లక్ష్మీనారాయణశెట్టి రూ 3100 తీసుకొనెననియు ... రూ ౪౦ తీసుకొన్న ఎడప మిగిలినసొమ్మును యితరులు సమముగా పంచుకొనినట్లు తెలియుచున్నది.

మైగ్యాంగుకు చెందినవారు గత నాలుగుసంవత్సరములలో సుమారు ౫౬ మోసపుకేసులలో నిందితులుగానున్నారనియు, హైదరాబాదులో రూ ... పైగను శికిందరాబాదులో రూ ...లును అచుటుపట్ల ప్రాంతాలలో సుమారు రూ ...లును బొంబాయిలో రూ ...లును మదరాసులో రూ ...లును కర్నూలులో రూ 10000 ప్రజలను మోసగించినట్లు ఇన్స్పెక్టరు రిపోర్టు నుండి తెలియుచున్నది. యీ గ్యాంగుకు చెందినవారిలో పెద్దవారిలో నున్నవారు అనేకులున్నారనికూడ తెలియుచున్నది. ఇన్స్పెక్టరుగారి రిపోర్టుప్రకారము యీగుంపులో ... వ్యక్తులున్నారనియు అందులో ముగ్గురు స్త్రీలుకూడ కలిసి పనిచేయుచున్నట్లు తెలియుచున్నది. (ఆంధ్రపత్రిక)

మరియొక కథ

కర్నూలు వైశ్యకుడ్డివ్యాపారస్థుని హైదరాబాదుమోసగాండ్రు మోసపుచ్చినసందర్భములో కర్నూలుపోలీసుఇన్స్పెక్టరగు ఖాన్సాహెబు ... దావూదు సాహెబుగారు టి. లక్ష్మీనారాయణశెట్టిగారిని అరెస్టుచేసిరి. ఈ శెట్టిగారు నవంబరు ... తేదిన హైదరాబాదులో చేరమాడిరట. ఈ శెట్టిగారిని హైదరాబాదు ఖుఫ్యా పోలీసులకప్పగించగా ఏడ్హాక్ న్యాయమూర్తిగారి తీర్పుపై జమానతుపై విడుదల చేయబడినారు.

ఇంతవరకు ఈగజమోసగాండ్రలో ౧౦ మందిఅరెస్టు చేయబడినారు. తక్కినవారలకై హైదరాబాదు మదరాసు పోలీసులు శోధనచేయుచున్నారు. (హిందూ)

సీతారాముల వివాహ కాలము

మల్లాది దక్షిణామూర్తి శాస్త్రి అనువారు దివ్యవాణి అనుపత్రికలో ఏంబయుల గొట్టుచు ఏవో పోలుపొంగుతలి కొన్ని శ్లోకములు వ్రాసి సీతకు పదునెనిమిదవఏట వివాహము కాలేదని వ్రాయుచున్నారు. ఈ అంశశాస్త్రముననూడ ఈ శాస్త్రిగారు గతశతాబ్దపు స్వప్నముతో కనుచున్నారు. వీరు సీతకు ఆరవ యేట వివాహమయినదనిగాని కాని ప్రమాణముగ నిరూపించలేదు. కావున ప్రస్తుతము మనము ప్రతినిత్యము పఠించుచున్న రామాయణగ్రంథములనే పరిశీలించవలసి యున్నది. సర్వము తేటతెల్లమగును.

శ్రీమద్రామాయణము ఆదికావ్య మగుటవలన హిందువులందరికి నాదర్శగ్రంథ మనబడుచున్నది. ఇందు ౬ కాండములు, ౬౦౦ సర్గలు, ౨౪౦౦౦ శ్లోకములతో విరాజిల్లుచుండెనని ఇప్పటి సంస్కృతరామాయణములలోనే "శ్రీరామాయణ ఆదికావ్య శ్రీమద్వాల్మీకీయ చతుర్వింశత్ సహస్రికాయాం సంహితాయాం" అని ప్రతికాండము తుదిని గద్యరూపమున వ్రాయబడియున్నది కాని వారిచే ప్రకటింపబడిన శ్రీమద్రామాయణమును పరిశీలించగా తెలిసిన లెక్క నీదిగువ వ్రాయుచున్నాడ

కాండములు	సర్గలు	శ్లోకములు
బాల	౭౭	౨,౨౫౬
అయోధ్య	౧౧౯	౪,౪౧౫
అరణ్య	౭౫	౨,౬౫౯
కిష్కింధ	౬౭	౨,౬౬౪
సుందర	౬౮	౨,౯౬౪
యుద్ధ	౧౩౧	౫,౮౯౪
౬ కాండములు.	౬౩౭ సర్గలు,	౨౦,౩౪౬ శ్లోకములు

అయోధ్యకాండములో [౧౧౯] సర్గ ఎక్కువగానున్నది. దీనివిబట్టి మొదగా సర్గలలో (౩౭) సర్గలు ఎక్కువగను, శ్లోకములలో (౩౬౫౪) శ్లోకములు తక్కువగను అగుపడుచున్నవి, ఇందుకు సరియైనకారణమేమో మాశాస్త్రివారు తెలుప కోరుచున్నాడ.

కాంగ్రెసుబాగ దున్నట్లు ఇందేమో కల్పితమైనట్లు తెలుపుచున్నది, గుడ్డిఎద్దు చేలలో బడినట్లు సంస్కృతపాండిత్యగల స్వార్థులు ఏవో కల్పించుగాకేసిరి, యిప్పుడుగల (౨౦,౩౪౬) శ్లోకములుకూడ కేవలము పూర్వఋషికృతములని కూడ సందేహముగానున్నది ఏలన నిందులో నిప్పటివెన్నో, అప్పటివెన్నో, తెలియకున్నవి. ఇక సీతవివాహవిషయమువిచారింతము. శ్లో. సుతామయోనిజాంసీతాం దద్యాం దాశరథేరహమ్" బాల. కాం. సర్గ ౬౬ అంత్యశ్లోకములో సీత అయోనిజయని వ్రాయబడియున్నందున సీతకు ఆరవయేటనే అనుటదేట వివాహమైనదియనుట సర్వశ్రేష్ఠం. వివాహ నంతరము సీత రామునివెంట అయోధ్యకొచ్చినపిదప బాల. కాం. స ౭౭ శ్లోకంబు. ౧౬ "స్వంస్వంగృహమథాసాద్య, కుబేరభవనోపమమ్, గోభిర్ధనైశ్చ ధాన్యైశ్చ, తర్పయిత్వా ద్విజోత్తమాన్. రేమిరేముదితాః సర్వాభర్తృభిస్సహితారహః" లో "అప్పుడు ఆ వధువులందరును కుబేరుని గృహములవలె సుందరములైనట్టివిమంచిరములనుచేరి గోవులను, ధనధాన్యములను నిచ్చి బ్రాహ్మణులను తృప్తిగావించి యందరును దంబులవోదల ఏకాంతమున దమతమ కాంతులతోడగూడి క్రీడించుచుండిరి. ఆరవయేట? వివాహమాడినసీత, మాళవి మున్నగువారలు తమతమకాంతులతో క్రీడించుట యెట్లు సంభవమో మా పాఠకులే యూహింపవలసి యున్నది.

అయోధ్యకాండము ప్రథమసర్గ ఇరువదియవ శ్లోకములో "సమ్యగ్విద్యావ్రతస్నాతో యథావత్ సాంగవేదవిత్" అనగా సాంగ వేదమునర్థము చక్కగానెరిగి విద్యావ్రతస్నాతకు డయ్యినవాడు రాముడుఅని వ్రాయబడియున్నది.

రాముడు వేదవేదాంగములన్నిటిని జక్కగా నభ్యసించి విద్యావ్రతస్నాతకు అయినట్లయిన అధర్వణవేదము కాం ౬ సూ. ౧౨ ప్రమాణము లివిసముగ సూచించుచున్నవి "వేదం సమాప్య స్నాయాత్, బ్రహ్మచర్యంవాష్టచత్వారిశం కకమ్ త్రయఏవవస్నాతకాభవన్తి విద్యాస్నాతకో వ్రతస్నాతకో విద్యావ్రతస్నాతే" అనగా విద్యావ్రతస్నాతకుడటు ఉత్తమ బ్రహ్మచర్యము (౪౮) సంవత్సరములు పరిపాలన తీసుకొనును. రాముడు నేడు సమాప్తి నిచ్చె బ్రహ్మచర్యము (౨౪) సంవత్సరములు గడిపియుండవలెను. ఇదిగాక

శ్లో॥ రామస్తుసీతయా సార్థం విజహార బహూనృతూన్.

బాల. కా. స ౭౭. శ్లో. ౨౫

ఇవ్వట బహూన్నృతూన్ ఆ ఓ వివాహ సంతరము యేడు ఎనిమిది మాసములో అయోధ్యలో కాపురముచేసినను వివాహముఅయిన తోడనే యువరాజపట్టాభిషేకమునకై ప్రయత్నములు సేయబడుచుండెను. కావియీరేడు ఎనిమిదిమాసములలోనే కైకవలనఅరణ్యమేగుట తటస్థించెను. అప్పుడేఆవగా వివాహమైనఏటనే అరణ్యముపోయెను కనుక మనుధ్వామహతేజా యను శ్లోకము ననుసరించిసీతను ఆరవయేట గాక పదు నెనిమిదవ యేటనేవివాహ మయ్యెననుట సిద్ధాంతము, ఇది గాక సీతఅనసూయతో తనస్వయంవరకథాసందర్భమున "పతిసంయోగ సులభం వయోదృష్ట్వా తుమేపితా చింతామభ్యగమద్దీనో విత్తనాశాదివాధనః" అయో. కా. స ౧౧౮ శ్లో. ౩౪లో యీవిధముగా చెప్పబడియున్నది.

మాశాస్త్రిగారటువ టిస్వార్థులు సీతనుఆరవఏటనేవివాహమయ్యెనట్లు కొన్ని శ్లోకములకర్థించి నిరూపింపప్రయత్నము చేసినారు కాని ఆశ్లోకములుకూడ పరస్పరవిరోధముగ లిఖియున్నవి అది ఏటులనిన సీత అరణ్యములో రావణుని దర్శించి తనపరిచయము మొదలగునప్పుడు "ఉషిత్వా ద్వాదశసమా, ఇక్ష్వాకూణాం నివేశనే, భుంజానా మానుషాన్భోగాన్సర్వకామసమృద్ధినీ" అగస్త్య కా

(మిగత ౫ వ పేజిలో

డాక్టర్ సి. ఆర్. రెడ్డిగారి షష్టిపూర్తి

కార్యదర్శి ప్రకటన

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు వైస్ ఛాన్సలరగు డాక్టర్ సి ఆర్. రెడ్డిగారి షష్టిపూర్తి సందర్భమున, షష్టిపూర్త్యుత్సవము జరుపుటకై పోయిన సంవత్సరము డిసెంబరు నెలలో ఆపరిషత్తుయొక్క పూర్వ ప్రొఫెసర్లును అలుమ్నైలు అందరు చేరి ఏర్పడిన సంఘము యొక్క కార్యదర్శిగారు తయారుచేసిన నివేదిక లోని అంశములు ఈక్రింద తెలుపబడుచున్నవి

ఈసంఘము గత సంవత్సరమే ఏర్పడిన తాము జరుపదలచిన ఉత్సవము గూర్చి సహకారము కోరుచు విజ్ఞప్తిని ప్రచురించెను అవచ్చిన సమయమునందే విశ్వకళాపరిషత్తు ఆవరణలో సి.ఆర్. రెడ్డిగారి ప్రతిమనొకదానిని స్థాపించుటకును, షష్టిపూర్తి స్మారకసంచికనొకదానిని ఇంగ్లీషులోను తెలుగులోను ప్రచురించుటకును, విద్యాపీఠముననే విద్యలో ఉపకరించు ఒకనిధిని ఏర్పాటుచేయుటకును సంఘమువారు నిర్ణయించిరి. ఈ మూడు పనులకై రూ 10000లు పట్టునని అంచనా వేసిరి. ధనము విషయంలో డిసెంబరు ౧౦వ తేదివరకు విరాళములను గ్రహించవలెనని నిర్ణయించిరి. కాని పలువురుసభ్యులు తర్వాతకూడ వచ్చినవాటిని గైకొనవలసినదని కోరుటవల్ల మరికొంతకాలము విరాళములను గ్రహించుటకు నిశ్చయించిరి. డిసెంబరు ౧౦వ తేదివరకు మొత్తముమీద ౧౭౦౦-౩-౬లు వసూలై యుండినవి. సాహిత్య సంబంధములును శాస్త్రసంబంధములునగు అనేకములైన విలువగల వ్యాసములుకూడ సంఘమునకు చేరినవి.

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు అభిమానముతో పంపిన విరాళమునుగురించి గొప్పగా చెప్పి, కృతజ్ఞత తెలుపబడినది

షష్టిపూర్తి స్మారకసంచికల ప్రచురణకార్యము జనవరినెలలో ప్రారంభించెదరు. ఈ సంచికలకై సర్ సి.వి రామన్, డాక్టర్ జె.సి ఘోష్ మున్నగు సైంటిస్టులు, గంగానాథ ఝా, శాస్త్రి మున్నగు ప్రాచ్యవిద్యాభిమానులు, ఆర్. సి. మజుందార్, కె ఏ. నీలకంఠశాస్త్రి మున్నగు చరిత్రజ్ఞులు, డాక్టర్ ఎ. జె థామస్ మున్నగు అర్థశాస్త్రవేత్తలు వ్యాసములనుపంపించినారు. కె. రామకృష్ణ శాస్త్రి ... సి ఆర్. రెడ్డిగారి జీవితములోనుండి మూడుతరహాచిత్రములను పెన్సిలుతో వ్రాసిపంపినారు,

గొప్ప బ్రిటిషు ఆర్థికపండితులగు ప్రొఫెసర్ సర్ జె. యం కీన్సు. సర్ జాన్ సైమన్, ప్రొఫెసర్ ఇ, ఎ బెనియన్సు. రైట్ ఆనరబుల్ సర్ అక్బరు హైదరీ. సర్ సి. పి. రామస్వామి అయ్యర్, యస్. శ్రీనివాస అయ్యంగారు, సర్ ... సి. రా..., సర్ సి. వై చింతామణి, సర్ మీర్జా ఇస్మాయిల్ గార్లు అభినందనములు పంపించినారు.

ఒంచిక ప్రకటనకు, ప్రతిమ నిర్మాణమునకు అయినఖర్చుపోగా మిగిలినదానితో శాశ్వతమైన మందిరమునునిర్మింతురు. ఈమందిరము విద్యార్థుల సమావేశమునకును, టీపార్టీలు ప్రదర్శనములు (విద్యార్థులు జరుపుకొనేవి) మున్నగువాటికిని ఉపయోగించునదై యుండగలదు.

మదరాసు ప్రభుత్వపు ... యొక్క ప్రిన్సిపాలగు దేశ్‌పాండే రామచౌదరిగారు సి.ఆర్. రెడ్డిగారి ... తయారుచేసినారు

తుదకు కార్యదర్శి సి-ఆర్-రెడ్డిగారిని అభినందించి, అనష్టిపూర్త్యుత్సవ సందర్భమున ... వహించిన గవర్నరు గారికి కృతజ్ఞత తెలిపిరి. నిధికి ధనసహాయము చేసినవారలకును, స్మారక సంచికకు వ్యాసాలను పంపినవారలకును ఇట్లే కృతజ్ఞతలు తెలుపబడినవి-

---

ఆఫ్రికాలో యుద్ధము

ఆఫ్రికాలో ఇంతవరకు బ్రిటిషు సేనలు తమను కను ఇటాలియనుసేనలు సమీపించినప్పుడే వాటిపై బడి వాటికి నష్టము కలిగించుచుండినవి ఇప్పుడు బ్రిటిషుసేనలే ముందుగా ఇటాలియనుసేనలపైకి పోవు చున్నవి. ఇటాలియనుల తూర్పుఆఫ్రికాలో బ్రిటిషుసామ్రాజ్యాంతర్గతమైన ... చెందిన విమానాలు కొన్ని కాపాలకు కేంద్రమైన ఇటాలియనుసేనల మోటారుబండ్లపై బాంబులు వేసినట్లు డిసెంబరు ౧౦వ తేదీన వార్త వచ్చినది. డిసెంబరు ౧౦వ తేదిన దక్షిణాఫ్రికాప్రభుత్వమువారి విమానములు మెగ్లి, ముదోయి, మెగాలలో ఇటాలియను సైనికస్థలాలపై బాంబులనువేసి చాల నష్టము కలిగించెను. బ్రిటిషువిమానాలు డిసెంబరు ౧౦వ తేదీ రాత్రి "పడమటిఎడారి"లో దెర్నా విమానాశ్రయముపై బాంబులువేయగా క్రింద ఒక విమానము కాలిపోయెను. ౯ రోడీషియావారి విమానములు ఇటాలియనుల తూర్పుఆఫ్రికాలోని ఆదాంగముపై బాంబులువేసెను. డిసెంబరు ౧౦వ తేదిన అస్మారాపైనను, తూర్పుఆఫ్రికాలోని గుర పైనను బాంబులువేసిన బ్రిటిషువిమానాలలో ఒకటి వాటినెదురుకొనవచ్చిన శత్రువిమానాలచే క్రిందికిపడద్రోయబడెను. బ్రిటిషువిమానాలు లిబియాలోనిట్రిపోలి బంధూజరేవులపై బాంబులు వేసినవి. ట్రిపోలిలో క్యాస్టెల్ బెనిటో అనుపట్టణముపైకూడ వేసినవి ఈదెబ్బకు క్రిందనుండిన రావి విమానాలుమండిపోయినవి, మరికొన్ని పాడయ్యెను

డిసెంబరు ౧౦వ తేదిన సూడానులోని బ్రిటిషు ఫిరంగులు ఇటాలియను స్థావరాలపై విజయవంతముగా గురిపెట్టి కాల్చినవి ... బ్రిటిషు ... పడమటిఎడారిలో బ్రిటిషు సేనల ... ఇటాలియనుసేనలపైకిపోయి ౫౦౦ మందిని ఖైదు చేసినవి

ఆలెగ్జాండ్రియా రేవుపై ఇటాలియనువిమానాలు బాంబులువేయుటవల్ల కలిగినస్వల్పనష్టమే యుద్ధ ... కలదని ఈజిప్టువారు ఇటలీవారిని కోరినారు.

సత్యాగ్రహులకు గాంధి మహాత్ముని హెచ్చరిక

సర్దార్ సంపూరణసింగ్ విషయములో పొరపాటు

వర్ధా డిసెంబరు ౯

సర్దార్ సంపూరణసింగ్ కేసు విషయములో గాంధీమహాత్ముడు యీ క్రింది ప్రకటనకావించినాడు.

"సర్దార్ సంపూరణసింగ్ గారు కోర్టులో దాఖలుచేసుకొన్న అద్భుతమైనప్రకటనను యిప్పుడే నేనుచదువుకొన్నాను. వారిపేరును ఎవరు ఆమోదించినారో నాకు తెలియుటలేదు. ఇటువంటివ్యక్తుల పేర్లను సత్యాగ్రహుల పట్టికలో చేర్చకూడదని నేను ఖండితముగా నిబంధనలు గావించియున్నాను. సర్దారుసంపూరణసింగుగారు తమ రాజకీయ హోదాను భంగముకలుగనున్నను ధైర్యముగా కోర్టుకు నిజముచెప్పినందుకు వారిని నేను అభినందించుచున్నాను. సర్దార్ సంపూరణసింగుగారు నిరర్థకమైన క్రమశిక్షణపేరు చెప్పుకొని సత్యాగ్రహం జరిపినారు. ఇటువంటినిరర్థకమైనక్రమశిక్షణను నేను ఎంతమాత్రము విలువ చేయననియు, యీసంఘటనను ప్రజలు ఒక ఉదాహరణముగా తీసుకోవలెననియు, హెచ్చరించుచున్నాను.

విద్యార్థుల చర్య

సర్దార్ సంపూరణసింగుగారి అరెస్టుసందర్భములో వారిని నాయకునిగా పరిగణించి, విద్యార్థులు కేకలువేసి, పెద్దప్రదర్శనము జరిపిన వార్తలనుకూడ యిప్పుడే నేను చదివినాను. విద్యార్థులు యీసందర్భములో జాతీయోద్యమమునకు గొప్ప అపకారముచేసిన వారగుచున్నారు. ఈవార్తను యదార్థమైన దానినిగా నేను భావించుచున్నాను. ఇక మీద కాంగ్రెసువాదులు యీ ప్రకారముగా అల్లరచిల్లరగా ప్రదర్శనములు జరుపకూడదని హెచ్చరించుచున్నాను. సర్దారుసంపూరణసింగువిషయములో దురదృష్టవశాత్తు కాంగ్రెసుసంస్థల అధికారులు కొంతపొరపాటుపడినారు. గ్రామాలలోనే సత్యాగ్రహము జరిగితీరవలెనని నేను స్పష్టముగా తెలియజరచిన నిబంధనను యీసందర్భములో ఉల్లంఘించుట జరిగినది. ఈఉద్యమము శ్రీఘ్రగతిని గలిగించు ఉద్దేశ్యముతో గాని, లేక ప్రయత్నపూర్వకముగా ప్రభుత్వమును ఇబ్బంది పెట్టుటకొరకు గాని జరుపుటలేదు. దీనికివిపరీతముగా ఎన్ని వాక్యములు బయలుదేరినను జాతీయ గౌరవము కాపాడుటకై ఆత్మత్యాగము బాధలరూపమున ఎంతటి ధరమూల్యమునైనను చెల్లించుటకు సిద్ధపడినట్లు కాంగ్రెసుకుగల దృఢసంకల్పమును ప్రదర్శించుటకే ఈఉద్యమము సాగుచున్నది".

సంపూరణసింగు కేసు సందర్భములో మేజిస్ట్రేటు ప్రకటన

లాహోరు, డిసెంబరు ౯

పంజాబు అసెంబ్లీలో కాంగ్రెసుపక్ష నాయకులగు సర్దార్ సంపూర్ణసింగుగారికి జిల్లా మేజిస్ట్రేటు ఒకఆరామాసాల్లు శిక్ష విధించియుండిరి. తీర్పు [illegible] మేజిస్ట్రేటు [illegible] సంపూర్ణసింగుగారు తనకు సత్యాగ్రహంలో ఇష్టములేకున్నను, కాంగ్రెసువాదిగా ఉండి సత్యాగ్రహంచేయకుండుట క్రమశిక్షణ విరుద్ధమగును. కనుక సత్యాగ్రహముచేసితినని వాఙ్మూలమిచ్చియుండుటవలన వారికి తక్కువశిక్ష విధించానని మేజిస్ట్రేటు తెల్పెను.

సత్యాగ్రహులు

డిసెంబరు ౧౧వ తేదిన సత్యాగ్రహముచేసిన వి. వి. నరసింహం యం.యల్.ఏ. గారికేసులో డివిజనల్ కలెక్టరుగారు ౧౨వ తేదిన తీర్పుచెప్పుచు తొమ్మిదిమాసములు విడిఖైదు ఏబది రూపాయలు జుర్మానావిధించుచు బి. క్లాసునొసగిరి.

మద్రాసుశాసనసభాసభ్యులును, నంద్యాల పట్టణకాంగ్రెసుసంఘాధ్యక్షులును అగు శ్రీయుత జి. వెంకటరెడ్డి యం.యల్.ఏ. గారు డిసెంబరు ౧౧వ తేదిసాయంత్రమున గాంధీచౌకునందు సమావేశమైన దాదాపు ౫ వేలప్రజలసభయందు యుద్ధవ్యతిరేకనినాదముల గావించినందులకు పోలీసువారు అరెస్టుచేసి జాయింటుమేజిస్ట్రేటు ఎదుట హాజరుపెట్టిరి.

తాము అరెస్టుకాబోవుచుండుటచే పట్టణకాంగ్రెసు సంఘమునకు శ్రీయుత దేశాయి సుబ్బారావుగారిని అధ్యక్షులుగా నియమించినట్లు ప్రకటించిరి.

జాయింటుమేజిస్ట్రేటుగారు ఆనును విచారణగావించి తీర్పుచెప్పుచు శ్రీ వెంకటరెడ్డిగారికి ౧౦ నెలలకఠినశిక్ష రు ౩౦౦ జుర్మానాను అది చెల్లింపనిచో మరిమూడునెలలశిక్షను నొసంగుచు తీర్పుచెప్పిరి. శ్రీ వెంకటరెడ్డిగారిని 'ఏ' క్లాసునకు సిఫారసుచేసిరి.

అరెస్టుకాకపూర్వము రాజమహేంద్రవరం మునిసిపల్ ఛైర్మన్‌గారును, అఖిలభారత కాంగ్రెసుసంఘసభ్యులునగు శ్రీ కొవ్వూరి లింగరాజుగారు సందేశమునొసంగుచు రాజమహేంద్రవరంప్రజలు గాంధిమహాత్మునిఆదేశమును అనుసరించవలెనని

సత్యాగ్రహానికి స్త్రీలు నిషిద్ధలు కారు

"సత్యాగ్రహము చేయుటకు స్త్రీలు అనర్హులని గాంధిమహాత్మడు చెప్పినట్లుగా ఒకవదంతి లేచినది. ఇది పొరపాటువల్ల అనుకొనుచున్నారు. సత్యాగ్రహము ప్రారంభించినపుడు [illegible] కేంద్ర, రాష్ట్రీయ శాసనసభల సభ్యురాండ్రుగాని, అఖిలభారత కాంగ్రెసు పరిషత్తు సభ్యురాండ్రుగాని కానట్టి స్త్రీలను కొందరిని మాత్రమే సత్యాగ్రహము చేయనిచ్చినారు. ఇంతవరకు వారు అవసరమైన షరతులకు ఒప్పలేయుండుటచే మూడుతెగవారలను మాత్రమే సత్యాగ్రహానికి నిర్ణయించియున్నారు. అందువల్ల మొదట అనుమతించబడిన స్త్రీలలో కొందరు పైమూడువర్గాలకు చెందనివారను కారణముచే సత్యాగ్రహము చేయకుండుటకై ఆజ్ఞాపింపబడినారు. దీనివల్ల ఇప్పటిపొరపాటు అభిప్రాయము వదంతిగా వ్యాపించినది. శాసనసభలలో గాని అఖిలభారత కాంగ్రెసుపరిషత్తులో గాని సభ్యులైన స్త్రీలను నిషేధించు ఉద్దేశ్యమే లేదు. పైనజెప్పిన మూడు వర్గాలలో చేరనివారలు స్త్రీలైనను పురుషులైనను వేచియుండవలెను. వారలు సత్యాగ్రహము ప్రారంభించవలసిన తేదిని గాంధిమహాత్ముడు మున్ముందు నిర్ణయించగలడు" —అని మహాదేవదేశాయిగారు తెలిపినారు

గ్రీకువిజయప్రయోజనం

బాల్కను రాజ్యాలలో రష్యా యొక్క పలుకుబడిని, ప్రాబల్యమును పడగొట్టవలెనని యిటలీ ఉద్దేశము, నేడు ఆ ఉద్దేశము [illegible] చెందినదని హెరాల్డు పత్రిక వ్రాసినది. గ్రీసు విజయము పొందుచుండుటవల్ల బాల్కను రాష్ట్రములలో రష్యాయొక్క ప్రాబల్యము తరిగిపోవుచున్నదని ఒక సైనిక తంత్రజ్ఞుడనుచున్నాడు. రష్యాయొక్క సలహాను అనుసరించి బల్గేరియా ప్రభుత్వముతన రాజ్యములోనుండి జర్మను సేనలను పోనిచ్చుటకు అంగీకరించుటలేదు. తనసరిహద్దులనుదాటి ఎవరును రాకుండా సరిహద్దుల వద్ద సైనికరక్షణము చేయుటకు ౩౦ లక్షలు వెచ్చించుచున్నది.

రుమేనియా ప్రభుత్వము తానేమి చేయవలెనో ఇంకను నిర్ధారణచేసికొలేదు. కాని, జర్మనీయొక్క నుఖ్యమైన గూఢచర్యలను, రుమేనియాకుగల అభిమానం క్రమేణతగ్గుచున్నది.

డార్డెనెల్సు జలసంధివద్ద తుర్కీ తనసేనలను నాహంచేసికొనియున్నది. రష్యాయొక్క ధోరణియును, బల్గేరియా ధోరణియును తుర్కీకి గ్రీసుకు ధైర్యము నిచ్చుచున్నది.

స్పెయినుతనమట్టుకుతాను జర్మనీ ఇటలీల తంత్రములో చిక్కకుండా తప్పుకొనితిరుగుచున్నది.

యుగోస్లావియామీదకు జర్మనులు ఇటాలియనులు దండెత్తివచ్చెదరను భయము యుగోస్లావియాకు కలిగినది.

మునిగిన వర్తకపు ఓడలు

నవంబరు ౧౭వ తేదితో అంతమగు వారంలో ౧౯ బ్రిటిషుఓడలు, మిత్రదేశాలఓడలు సముద్రంలో ముంచబడినవి. ఈ ఓడల పరిమాణము ౧,౦౫,౦౦౦టన్నులు, ఈవారంలో జర్మనులు మూడింటికే ౫౬,౦౦౦టన్నుల ఓడలను సముద్రార్పణము చేసికొనవలసివచ్చెను.

నవంబరు ౨౪వ తేదితో అంతమగువారంలో బ్రిటిషుఓడలు ౧౯ సముద్రము పాలయ్యెను. మిత్రదేశాలఓడలను మూడింటికి ఈగతిపట్టెను. నష్టపడిన బ్రిటిషుఓడలపరిమాణం ౭౫,౧౪౮ టన్నులు మిత్రదేశాలఓడల పరిమాణం ౧౪,౮౧౫ టన్నులు. ఈవారంలో జర్మనులవి ౧౧,౬౦౦ టన్నుల పరిమాణంగల ఓడలు సముద్రము పాలయ్యెను.

పీర్ గారి దాడీ వేలము

బొంబాయినగర పరిసరమందలి ఒంద్రాలోని ఒకపీర్ గారు తనపాదమువరకు పెరిగియున్న పొడుగైనదాడిని ౧,౦౦౦ లకు వేలమువేసికొని హజ్‌యాత్రకు కావలసిన దారిఖర్చులను సంపాదించుకొనినాడు. వారిపేరు (పీర్) అబ్దుల్లా. వీరిది సంయుక్తరాష్ట్రంలోని ఒకగ్రామము. వీరికి బొంబాయిలో చాలమంది శిష్యులున్నారు. — వారు తనుదాడీలోని వెంట్రుకలనమ్మి తనశిష్యులకు తనయందుగల గురుభక్తిని పరీక్షించినారు. కొన్ని వెంట్రుకలను ముక్కలుముక్కలు చేసి కొద్దిమొత్తాలకిచ్చినారు. అన్నిటిలోకి పొడుగైన వెంట్రుకనమ్మి రు ౫౦౦ లను సంపాదించుకొన్నారు. ఏవొక్క వెంట్రుకకూడ ఒకరూపాయికంటె తక్కువమొత్తానికి అమ్ముడుపోలేదు.

హార్సాల్ ప్రదర్శనము

వ్యవసాయప్రదర్శనం, ఔరంగాబాదు జిల్లాలోని హార్సాల్ అనుస్థలములో ప్రభుత్వశాఖవారు ౧౫ నుండి ౨౦ వరకు జరిపిరి అంగుర్ద్రాక్ష తోటలు, ధాన్యాలు, ప్రత్తి, కోళ్లు పండ్లు. మున్నగునవి ప్రదర్శింపబడెను. ౧౦ వేల మంది వచ్చిచూచిపోయిరి

గవర్నరు దర్శనంపై కాంగ్రెసునుండి ఉద్వాసన

సరిహద్దురాష్ట్ర కాంగ్రెసు చర్య

కాంగ్రెసు అధ్యక్షునికి బాధితునివిజ్ఞప్తి

అఖిలభారత కాంగ్రెసుపరిషత్తులో సభ్యుడును, సరిహద్దురాష్ట్రపు కాంగ్రెసుసంఘమునకు పూర్వపు ఉపాధ్యక్షుడును అగు ఖాన్ గులాంమహమ్మద్‌ఖాన్ గారు తాను పొంతసని రైసరిహద్దురాష్ట్రపు గవర్నరుగారిని కలసికొని సంభాషించినట్లును, దానిపైకినను అఖిలభారత కాంగ్రెసు అధికారులడిగినట్లును, తాను అందుకిచ్చినసమాధానమును [illegible] సరిహద్దురాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘమువారు ఆలోచించి తాను మూడేండ్లకాలము కాంగ్రెసులో సభ్యుడుగానుండరాదని నిర్ణయము చేసినట్లును తెల్పుచు ఆ నిర్ణయమును వాపసుచేయవలసినదని కాంగ్రెసుఅధ్యక్షుడగు మౌలానా ఆజాద్ కలాంఆజాదుగారిని కోరినారు.

ఆ నిర్ణయము తనయెడలగల అపఖ్యాతిని తొలగించుటకై చేయబడినదనియు సరిహద్దు రాష్ట్రపు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు తానిచ్చినసమాధానమును సంతృప్తికరమైనదిగా అంగీకరించినట్లు తోచుచున్నను తనను కాంగ్రెసునుండి తొలగించుటకే నిర్ణయము చేయబడెననియు, కార్యవర్గముయెదుట తనవాదమును సమర్థించుకొనుటకు అవకాశమీయనందునను, అటుపైగ మును [illegible] చేసిన నిర్ణయము నా మోపించినారనియు ప్రభుత్వాధికారులతో సంభాషించు [illegible] చేయకముందు చాలమంది కాంగ్రెసువారలు అధికారులతో సంభాషించినట్లు నిదర్శనములుండగా, తనపైనర్యగికొనుట న్యాయముకాదనియు ఖాన్‌గారు కాంగ్రెసు అధ్యక్షునకిచ్చినవిజ్ఞప్తిలో తెలుపుకొన్నారు

స్టేషనుమాస్టరు ఆఫీసులోనికి పోవుట

గొప్ప నేరము కాదనుతీర్పు

కటకం, డిసెంబరు ౫

స్టేషనుమాస్టరు చాలా గొప్పఅధికారియే అయినను ప్రజలలో ఎవరుగాని వారిపవిత్రమైన ఆఫీసులోనికి పోవుట నేరమనితలచదగినంత ఉన్నతాధికారివారగుదురా యనునది సంశయము. స్టేషనుమాస్టరు ఆఫీసులోనే సాధించుకొనవలసినపని స్టేషనుమాస్టరుతో ఉండేసమయాలు ఉండునని వాతలంపు. స్టేషనుమాస్టరు ఆఫీసులో పోవుటయే నేరమగునని నేనుతలంచను" అని కటకం సంబల్పూరు జిల్లాజడ్జీయగు మి. ఎ. ఎమ్. హాక్, ఐ. సి. యస్. గారు గోపీనాథ్ రథ్‌గారు చేసికొన్న విజ్ఞప్తినిగూర్చి పాట్నా హైకోర్టువారికి తెలుపుచు అభిప్రాయమిచ్చినారు. గోపీనాథ్ రథ్ గారికి "భా. త్రీ. మార్గములశాసనము" లోని [illegible] వ దఫానుసరించి మొదటితరగతిమేజిస్ట్రేటుగారిచే రు ౧౦ జుర్మానా విధించబడగా, దానిపై గోపీనాథ్ గారు విజ్ఞప్తిచేసిరి. పాట్నా హైకోర్టు న్యాయమూర్తి [illegible] గారు జిల్లాజడ్జీ అభిప్రాయమును ఆమోదించి శిక్షను త్రోసివేసిరి.

జరిగినవిషయమేమనగా, గోపీనాథ్ రథ్ గారు బియ్యపుసంచిని ఒకకూలి నెత్తిమీదపెట్టించి ఆకూలినితోడుకొని పిలాస్‌రోడ్డు స్టేషనుకుపోయెను. అక్కడ స్టేషనుమాస్టరు ఆఫీసులో ప్రవేశించెను. అక్కడ ఆతడుఆసంచిని క్రిందదించవలసినదని చెప్పగా ఆకూలివాడు సంచిని క్రిందదించెను. స్టేషనుమాస్టరు అతనిని సంచితీసుకొని వెళ్ళిపొమ్మనెను. కొంత వాదులాటజరిగిన పిమ్మట గోపీనాథు వెళ్ళిపోయెను.

గోపీనాథ్‌పై ఫిర్యాదుచేసిన పోలీసువారికి లభించినదేమనగా, స్టేషనుమాస్టరు ఆఫీసుకు వెలుపల "ప్రవేశములేదు" అనునోటీసుబోర్డు తగిలించియున్నను అతడువచ్చినాడు కావున అతడు వచ్చుట ఆక్రమము, అందువల్ల "భారతీయరైలు మార్గాలశాసనములో ౧౨౨ వ దఫా ప్రకారము నేరమేయగును.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 15 | Hyderabad-Dn. | Monday 16 December 1940 | Number 6'

ఘోరామతగురువు ఆగమనము

ఘ వ నిజాంగారి ఆహ్వానం

హైదరాబాదు(దక్కను) ... ఘ-వ-నిజాం ప్రభువుగారు ప్రత్యేకముగా ఆహ్వానించినందున హజరత్ షహీద్ సైఫుద్దీను ముల్లాజీసాహెబుగారు హైదరాబాదున కు శనివారము ఉదయం విజయంచేసినారు వారు దావూదీ ఘోరాముసల్మానులకు మతాధిపతులు వారితోబాటు హైదరాబాదుకు వారి శిష్యులలో ౫౦ మంది ముఖ్యశిష్యులు కూడావిజయంచేసినారు -శంకరపల్లిస్టేషను హైదరాబాదుకు ౧౦ మైళ్ళదూరములో ఉన్నది అచటనుండి హజరత్ ముల్లాజీగారు సపరివారముగా ... రైలునుండిదిగినారు వారికొరకై హైదరాబాదు నగరమునుండి ప్రత్యేకరైలుబండి ప్రభుత్వంవారిచే పంపబడియుండెను ఆటస్పెషల్ బండిలో హజరత్ సపరివారసమేతముగను ఎదురుకోలుకై వెళ్ళినవారిచేతే తముగానుఎక్కిరి హైదరాబాదు నాంపల్లిస్టేషనుకు ... గంటల కాలములో స్పెషల్ రైలు వచ్చి చేరెను. హజరతుగారికి సుస్వాగతమిచ్చుటకై కాలాను ... శ్రీ రాముసల్మాను ప్రభుత్వోన్నతాధికారులును అందు ముఖ్యముగా నవాబ్ అఖీల్ జంగుబహద్దరు మిర్జాయార్ జంగు ... గారలు ముఖ్యులు. రైలు ఆగినవెంటనే అల్లాహోఅక్బరు అని ... ధ్వానములు మిన్నుముట్టెను. స్టేషను ముందటు శ్రీవారు కూర్చొనుటకై ప్రత్యేక గుడారము ఏర్పాటు చేయబడెను. స్వాగతమిచ్చిన ... హజరత్ గారిని ... ముఖ్యులు ... తీసుకొనివెళ్ళిరి. ... దినవరపాప్పున నండిరంగరు ... వారు ... ముఖ్యసలములను దర్శింతురు

సరోజినిదేవి విడుదల

బొంబాయి డిసంబరు ౧౧

జైయిలులో నిర్బంధించినట్లయితే శ్రీమతి సరోజినీనాయుడు ఆరోగ్యంచెడిపోతుందని ప్రభుత్వానికి సలహా యివ్వబడినందున ఆమెను ప్రభుత్వమువారు ఈవేళమధ్యాహ్నం యరవాడజైయిలునుంచి విడిచిపెట్టినారు

మహాత్మాగాంధీగారిని చూచటానికి శ్రీమతి సరోజినీనాయుడుగారు డిసెంబరు ౧౩ వతేదిన వర్ధాకువెళ్ళదలచినారు

తనవిడుదల తనకే ఆశ్చర్యముకలిగించెననియు ఎంతకాలమైనను జైయిలులో ఉండదలచి తాను వచ్చియుంటిననియు తానుపూర్వము రెండేండ్లు ఉండిపోయిన ఎఱ్ఱవాడజేయిలులో తనకుఅన్నిసౌఖ్యములును ఏర్పాటుచేయబడెననియు సరోజినిదేవి ప్రత్రికావిలేఖరితో చెప్పెను

బ్రిటను నుండి చీనాకు కోటి పౌనుల అప్పు

లండను డిసంబరు ౧౦

బ్రిటను చీనాకు కోటిపౌనుల ఋణముగా ఇచ్చుటకు అంగీకరించినట్లు బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభలో విదేశాంగ సహాయమంత్రి ఆర్. ఏ. బట్లర్ గారు చెప్పినారు.

ప్రభుత్వ, కాంగ్రెసులను సమాధానపెట్టు యత్నము

జయకరు వైస్రాయిగారిని దర్శించబోవుట

షటీరలకర్ జగదీశప్రసాదుగారు జయకర్ గారిని సర్ తేజ్ బహాదూర్ ప్రూగారిని బొంబాయిపౌరులసమావేశమునకు ఎలిచి ప్రభుత్వమునకు కాంగ్రెసునకు సమాధానముకుదుర్చుటకై వారలనిరువురిని యత్నించకోరవలెనని ఒకసూచన చేసియుండిరి. ... జగదీశప్రసాదుగారు తర్వాత సర్ తేజ్ బహాదర్ స్రూగారికడ్డకు పోయి తనసూచనగూర్చి దీర్ఘకాలము సంభాషించిరి. ఇప్పుడు జయకరుగారు క్రొత్తఢిల్లీకిపోయి వైస్రాయిగారిభవనంకడ్డనే మకాంచేసియున్నారు. వారినడిగితే ... ఆతనికోరికతో ప్రభుత్వకాంగ్రెసులకు రాజీకుదుర్చుటకై వైస్రాయిగారితో మాట్లాడనున్నారని హిందూవిలేఖరి ఊహించుచున్నారు

ఖురాన్ దినం

సికింద్రాబాదు(దక్కను) ...

సికింద్రాబాదు ముస్లిం యువకసంఘం వారు ఖురాన్‌దినమును శుక్రవారం ... జరిపినారు- నవాబ్ ... మంత్రిగారు అధ్యక్షతవహించి ఖురాను ప్రాశస్త్యమును గురించి చాలసేపు ఉపన్యసించినారు

బ్రిటనుపై జర్మనువిమానాల దాడులు

లండనుపై డిసంబరు ... వతేది విమానాలదాడులులేవు ... వతేది సాయంకాలంనుండి బ్రిటనుపైఎక్కడా ని దాడులులేవు మధ్యాహ్నము మాత్రము ఒకజర్మనువిమానం క్రిందకూల్చబడెను ... వతేదిఉదయం కొద్దిగామాత్రమే జర్మను విమానాలువచ్చి ని ఆగ్నేయఇంగ్లండులో జర్మనుబాంబులవల్ల కొన్నియిండ్లుమాత్రము పాడైనవి ఇంగ్లీషుకాలువపై జర్మను విమానాలు చురుకుగా తిరుగుచు ఇంగ్లాండు ఆగ్నేయతీరంలో విడచినబాంబులచే కొన్నిదుకాణాలు, యిండ్లు పాడైనవి ఒకజర్మను విమానము ఈరోజు క్రిందకూల్చబడెను ... వతేది రాత్రి మిడ్లాండ్సులో ఒకపట్టణముపైనను బకింగుహాంపైనను గొప్పదాడులు జరిగెను బకింగుహాంలో ఆరువర్కీలు ... రెండు ... ఈటను కాలేజికి గొప్పదెబ్బతగిలెను - మూడు జర్మనువిమానాలు క్రిందకూల్చబడినవి

నిన్గోపై జపానుదెబ్బ

జపానుసేనలు విమానాల సహాయముతో చేయంగు రాష్ట్రంలో నిన్గో ... చేరుచుండిన చైనీయసేనలపై దెబ్బతీసినట్లు డిసెంబరు ... వతేదినాటి వార్తయొకటి తెల్పుచున్నది చూసాన్ దీవికిఎదురుగ చైనాసేనల స్థావరములు జపానీయ విమానాలనుండి వేయబడిన బాంబులకు గురియైనవి

బల్లప్రదర్శనము

ప్రొఫెసర్ లక్ష్మీనారాయణగారి శిష్యుని విజయము

... సికింద్రాబాదు ... లో ... ఫీట్" లో ... లక్ష్మీనారాయణగారు ... రోజులు ... ప్రొఫెసర్ గారి శిష్యులు ... వారు ...

కార్యనాయకులు

హైదరాబాదు(దక్కను) డిసెంబర్ ౧౨ ... ప్రతాప్ సంపాదకులగు ... నారాయణదత్తగారును ... హైదరాబాదు ...

రాయగోపాలు మిల్లు

హైదరాబాదు (దక్కను) డిసెంబర్ ౧౨ ... కూలీలమూలాన జరిగినకలహం ... కూలీలు ... తెలియవచ్చుచున్నది

... దొంగ

హైదరాబాదు (దక్కను) డిసెంబర్ ౧౨ ... రూపాయల ... ఇంతవరకు ప్రకటించబడలేదు ... తెలియుచున్నది ... దొరికెను.

శ్రీ సుభాష్ బోసుగారి నిరసనము

... సుభాష్ చంద్రబోసుగారు ... డిగ్రీలు ... ఆహారము ...

Printed and Published by, G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn, Editor S _athapa Reddy B A BL,